ANDHRA BHOOMI
HYDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124

Regd. No. H/SD-61 ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాజువల్ 249 సెం. మీ. వరకు సెం. మీ 12 4.40
కంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు 3.80
కంపెనీ మెమొరాండాలు, కోర్టు నోటీసులు 5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ. 4.40
క్యాజువల్, క్యాజువల్ 33.00
కంట్రాక్టు 120 క్యాలమ్స్ 12 నెలలు 27.50
(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

పెండ్లికుమార్తెలకు
ప్రీతిపాత్రములైనవి
నూటింగులు షర్టింగులు
గొప్ప శ్రేణిలో గలవు:
అన్నిటికన్న మేలైనవి:
ధరించుటకు సిద్ధముగానున్న గార్మెంట్లు:
బూల్‌చంద్ అండ్ కంపెనీ
అబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ : 36233
(Khan & Sons)

సంపుటి . 14 సంచిక 236 • సికిందరాబాద్ 3—6—1974 సోమవారం • 4 పేజీలు : 18 పైసలు

అణుశక్తి పరీక్ష పట్ల సహాయక దేశాల అసహనం శోచనీయం

ప్రధాని ఇందిరాగాంధీ విమర్శ: భారత దేశం అణ్వస్త్రోత్పత్తి చేయబోదని పునరుద్ఘాటన

సిమ్లా, జూన్ 2 (పి.టి,ఐ.)

మనం బలహీనంగా ఉన్న రోజులలో సహాయ పడడానికి ముందుకు వచ్చిన దేశాలు ఇప్పుడు మనం పటిష్ఠంగా రూపొందడానికి కృషి చేస్తున్నందున ఆసహనంతో, ద్వేషంతో వ్యవహరిస్తుండటంపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విచారాన్ని వ్యక్తం చేశారు.

భారతదేశం కడచిన నెల అణుశక్తిని పరీక్షించినందున సహాయాన్ని ఆపివేస్తామని ఈ దేశాలు కాకిగోల చేస్తున్నాయని, మనం శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తిని ఉపయోగించదలుస్తున్నాం కాని మారణాయుధాల తయారీకి కాదని శ్రీమతి గాంధీ పునరుద్ఘాటించారు. పరిశ్రమ ఆధునికీకరణకు అభివృద్ధిని శీఘ్రతరం చేయడానికి అణుశక్తిని వినియోగించుకుంటామని ఆమె తెలిపారు.

హిమాచల్‌ప్రదేశ్‌లోని కిన్నోర్‌జిల్లాలో ఛుమోద్‌వద్ద చైనా సరిహద్దులో కలగస్తీ కేంద్రంవద్ద సైనిక అధికారులు జవాన్ల సమావేశంలో ప్రసంగించారు.

సహాయాన్ని ఆపివేస్తామని కొన్నిదేశాలు బెదరిస్తున్నా మన దేశాన్ని పటిష్ఠంచేయడానికి చేస్తున్న కృషిని ఆపివేసే ప్రసక్తి లేదని అన్నిదేశాల శాంతిని సహకారాన్ని కోరుతామని ప్రధాని ఈ సమావేశంలో తెలిపారు. అణ్వస్త్రేతర ఆయుధాలవల్ల మన దేశానికి ఎక్కువ ప్రమాదంకలదని ఈ ఆయుధాలకు వ్యతిరేకంగా దేశానికి తగినంతగా రక్షణను కల్పించుకొనాలని ఆమె అన్నారు.

ఆమె ఈగస్తీ కేంద్రానికి హెలికాప్టర్‌పై వచ్చి రెండు గంటలు ఉండి వెళ్లారు.

కుమ్‌దోవద్ద కిన్నోర్ శాసన సభ్యురాలు శ్రీమతి లతాఠాకూర్ స్థానిక సైనిక అధికారులు స్వాగతం చెప్పారు. కొన్ని నిముషాలు కుమ్‌దో ప్రజలతో గడిపారు.

సరిహద్దులలో ఇబ్బందులను లెక్కపెట్టకుండా దేశరక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్న సైనికులను ప్రధాని ప్రశంసించారు. 1962లో చైనాతో పోరాటం జరిగిన తర్వాత స్థానికప్రజలకు సైనికులకు సన్నిహిత సంబంధాలు పెరిగాయని మన సైనికదళాలు దేశానికి గర్వకారణమని ప్రధాని పేర్కొన్నారు.

అధికధరలు జీవనావసరవస్తువుల కొరత దేశప్రజలను పీడిస్తున్నాయని ఆర్థిక క్లిష్టతలను ప్రజలు ధైర్యంగా ఎదుర్కొనగలరని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

నరిహద్దు ప్రాంతాలతో ప్రధాని పర్యటన

సిమ్లా, జూన్ 2 (పి.టి.ఐ)

హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నోర్‌జిల్లాలో గల సుప్రసిద్ధ చైనాతో మనరుఉన్న సరిహద్దులను ఆక్రమించుకొన్న చైనా సైనికులను ప్రధానిశ్రీమతి ఇందిర నేటి ఉదయం సందర్శించారు.

భారతీయ డాక్టర్లకు పెకింగ్‌లో విందు

హాంగ్‌కాంగ్, జూన్ 2 (రాయిటర్)

భారతదేశంనుండి వచ్చిన డాక్టర్ల ప్రతినిధి వర్గం గౌరవార్థం నిన్నరాత్రి పెకింగ్‌లో విందు జరిగింది.

కొట్నిస్ స్మారక సంఘం పక్షాన చైనాకు వచ్చిన ఈ ప్రతినిధి వర్గానికి జేనియల్ లంపీ నాయకులు.

విదేశాలతో స్నేహసంబంధాలు పెంపొందించుకొనే లక్ష్యంతో నెలకొన్న చైనా ప్రజల మైత్రీ సంఘం ఆహ్వానంపై భారతీయ వైద్యుల ప్రతినిధులు గత నెలలో చైనాకు వచ్చారు.

1938లో చైనాకు జపాన్‌కు మధ్య యుద్ధం జరిగినప్పుడు డాక్టర్ కొట్నిస్ మరికొందరు భారతీయ వైద్యులను వెంటబెట్టుకొని చైనా కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్న ఉత్తర షాన్సీ, హోపీ రాష్ట్రాలకు వెళ్లి 1942లో తాను మరణించేవరకు అక్కడే ఉంటూ చైనా ప్రజలకు సేవ చేసారని నవచైనా వార్తాసంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఈ ప్రతినిధివర్గంతో ఆయన వంటచెట్టిన డాక్టర్ బి. కె. బసు ఈ స్మారక సంఘాన్ని గత సంవత్సరం నెలకొల్పారు.

బెంగాల్ ఉపఎన్నికలో 29 శాతం వోటింగ్

కలకత్తా, జూన్ 2 (పి.టి.ఐ)

ఎండల్లో అసెంబ్లీ నియోజకవర్గం నుండి జరిగిన ఉపఎన్నికలో నేడు సుమారు 29 శాతం వోటర్లు వోటు చేశారు. టపాకాయ విసరిన సంఘటనలో ఒక కానిస్టేబుల్ గాయపడడం మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కమ్యూనిస్టు అభ్యర్థిని కాంగ్రెస్ బలపరిచింది.

పోర్చుగీస్ ప్రభుత్వంతో "ఫ్రెలిమో" చర్చలు

దారుస్సలాం, జూన్ 2 (రాయిటర్)

మొజాంబిక్ విమోచన సంఘటన (ఫ్రెలిమో) రేపటినుండి లుసాకాలో పోర్చుగీసు ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించబడనని ఫ్రెలిమో అధ్యక్షుడు శ్రీ సమోరా మాచెల్ ప్రకటించారు.

దిబ్బ తవ్వుతుండగా పార్శ్వం విరిగిపడి 9 మంది బాలుర మృతి

ఛత్తీగఢ్, జూన్ 2 (పి.టి.ఐ)

ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరంలోని గుర్రు సహాయ్‌గంజ్ సమీపంలో గతవారం 12 మంది పిల్లలు ఒక పెద్ద దిబ్బలో మట్టి తవ్వుతుండగా ఒక పార్శ్వం విరిగిపడి వారి కింద తొమ్మిదిమందిగురు మరణించారు. గాయాలు తగిలిన మిగతా ముగ్గురిని ఆస్పత్రిలో చేర్చారుకాని వారి పరిస్థితి కూడా ప్రమాదకరంగానే ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆ బాలుర మృతిపట్ల సంతాప సూచకంగా నేడు కూడా సహాయగంజ్‌లో దుకాణాలన్నీ మూసివేశారు.

బస్సు గోతిలో పడి ఏడుగురి మృతి

పాట్నా, జూన్, 2 (పి. టి. ఐ)

పాట్నాకు పశ్చిమంలో ఉన్న గ్రామం సమీపాన ఒక ప్రైవేటు బస్సు గోతిలో పడి పొయిన ప్రమాద సంఘటనలో ఏడుగురు మరణించారు మరి 49మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

బస్సు డ్రైవర్ అదుపు తప్పినందున ఈ ప్రమాదం సంభవించిది

వరదలవల్ల మణిపూర్ లోయ విస్తృత ప్రాంతాలు జలమయం

ఇంఫాల్, జూన్ 2 (పి.టి.ఐ)

ఇంఫాల్, నాంబుల్ నదుల కట్టలకు పెక్కుచోట్ల గండ్లు పడినందున మణిపూర్ లోయలో విస్తృత ప్రాంతాలు జలమయమైనవి.

మట్టితోకట్టిన రెండు ఆనకట్టలు పూర్తిగా కొట్టుకుపోయినవి.

నాంబుల్, నాగ నదుల వరద నీరు ఇంఫాల్ పట్టణంలోని వేలాది ఇళ్ళలోకి వచ్చినది. రోడ్లు నీటిలో మునిగిపోయినవి.

జననష్టం గుర్తించిన సమాచారమేమీ లేదు.

పోలీసు, మణిపూర్ రైఫిల్స్ దళాలు, స్థానిక వలంటీర్ బృందాలు, కట్టలకుపడిన గండ్లు పూడ్చడానికి యత్నిస్తున్నాయి.

వరదలకు గురిఅయిన ప్రాంతాలకు ప్రభుత్వ సరఫరాలను హెలికాప్టర్లు పంపుతున్నవి.

బీహార్ అసెంబ్లీ రద్దుకు వ్యతిరేకంగా నేడు పాట్నాలో ప్రదర్శన

పాట్నా, జూన్ 2 (పి.టి.ఐ.)

బీహార్ అసెంబ్లీని రద్దు చేయాలనే ఉద్యమానికి వ్యతిరేకంగా రేపు రాజభవన్‌వద్ద ప్రదర్శన జరపడానికై రాష్ట్రం వివిధ ప్రాంతాలనుండి వేలాదిగామితవాదకమ్యూనిస్టు సభ్యులు నేడు ఉదయంనుండే ఇక్కడికి చేరుకొంటున్నారు.

"జయప్రకాశ్ ముర్దాబాద్", కాంగ్రెస్ డాంగే జిందాబాద్" అని నినాదాలుచేస్తూ గుంపులుగా వారు వీధులలో తిరుగుతున్నారు. "అసెంబ్లీ రద్దుచేస్తే వీధుల్లో రక్తం ప్రవహిస్తుంది" అనికూడా వారు నినాదాలు చేస్తున్నారు.

నేటి సాయంత్రానికి 50 వేల మంది ప్రదర్శకులు ఇక్కడికి చేరుకొన్నట్టు పార్టీ రాష్ట్రశాఖ కార్యాలయం ప్రకటించింది.

నేటి మధ్యాహ్నం శ్రీ డాంగే ఇక్కడికి వచ్చారు. ఆయన ప్రదర్శనకు నాయకత్వము వహించారనీ, సాయంత్రం గాంధీ మైదాన్ బహిరంగసభలో ప్రసంగిస్తారని తెలుస్తున్నది.

రేపటి ప్రదర్శనను బహిష్కరించవలసిందిగా విద్యార్థిసంఘర్షసమితి కరపత్రాలు పంచుతున్నది.

కెమికల్స్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

స్కన్థోర్ప్, జూన్ 2 (యు.ఎన్.ఐ)

రసాయనిక కర్మాగారం సంభవించిన అగ్నిప్రమాదంలో పలువురు మరణించారు. మరి పెక్కుమంది గాయపడ్డారు. ఇప్పటికి 34 మంది మృతదేహాలు బయటకు తీసారు గాయపడిన వంద మంది ఆసుపత్రిలో చేర్చారు.

బొగ్గుధరల హెచ్చింపు

కలకత్తా, జూన్ 2 (పి.టి.ఐ)

వివిధరకాలబొగ్గు, కోక్ల ధరలను కేంద్ర ప్రభుత్వం హెచ్చించింది.

దీని ప్రకారం ముడి బొగ్గు ధర టన్నుకు 10 రూపాయలు పెరుగుతుంది.

పిడుగుపాటువల్ల ఐదుగురి మృతి

సిల్చార్, జూన్ 2 (పి. టి. ఐ)

ఇక్కడకు సమీపంలో నిన్న ఉదయం పిగుడుపడగా, పొలాలలో పనిచేస్తున్న ఐదుగురు వ్యవసాయ దారులు అక్కడికక్కడే మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారు.

భారత స్వాతంత్ర్య సాధనకు నాందిపలికిన పరాక్రమశాలి

పట్టాభిషేక త్రిశత వార్షికోత్సవంలో శివాజీకి చవాన్ ప్రభృతుల జోహార్లు

రాయగఢ్, మహారాష్ట్ర జూన్ 2(పి.టి.ఐ)

సింహాసనాధిష్ఠితుడైన శివాజీ నిలువెత్తు కాంస్య విగ్రహాన్నిదాత్రిత్వాత్మకమైన రాయగఢ్‌కోట దర్బారు హాలులో కేంద్ర మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఆవిష్కరించారు 300 సంవత్సరాల కితంమహాయోధుడు రాజనీతి పారంగతుడైన శివాజీ పట్టాభిషేకం ఈ మందిరంలో నేడు జరిగింది.

శ్రీ చవాన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుండగా 15 వేలమంది ప్రజలు "ఛత్రపతి శివాజీ మహారాజ్‌కిజై" అని నినాదాలు చేశారు. పట్టాభిషేక మహోత్సవ త్రిశత వార్షికోత్సవాలు ఈ సంవత్సరం పొడవునా జరుగుతాయి.

నిన్నటినుండి కుంభవృష్టిగా వర్షం కురిసి కొండమార్గాన్ని ధ్వంసంచేసి, కార్యక్రమాన్ని క్రిందుమీదుచేసినా ఆ బాలవృద్ధులు అపరిమితోత్సాహంతో 1600 మెట్లు ఎక్కి కోటకు చేరుకొన్నారు.

శ్రీ చవాన్, ముఖ్యమంత్రి శ్రీ నాయక్ హెలికాప్టర్‌పై పర్వతాగ్రానికి చేరుకోవడం సాధ్యపడక, కొంతదూరం "డోలి"లో కొంతదూరం నడకనా పయనించారు.

ఒక చరిత్ర కారుడిని ఉదహరిస్తూ, శివాజీ చిన్నరాజ్యానికి పాలకుడు కావచ్చు, కానీ ఆ మహాపరాక్రమం, మహోన్నత ఆదర్శాలవల్ల కోట్లాది ప్రజల హృదయాలకు ఆయన అధిపతి అని శ్రీ చవాన్ అన్నారు. భారతదేశ స్వాంతత్ర్యానికి శివాజీ స్ఫూర్తిదాయక భావనలోనేబీజం ఉండి ఉండవచ్చు అని ఆయన అన్నారు.

శివాజీ జీవితం కృషి ఎల్లప్పుడు, సామాజిక అన్యాయం, దారిద్ర్యాలకువ్యతిరేకంగా పోరాడడానికి ప్రజలను ఉత్తేజ పరుస్తూనే ఉంటాయని ఆయన అన్నారు.

శివాజీని గురించిన మూడు గ్రంథాలను కూడా శ్రీ చవాన్ ఆవిష్కరించారు.

రామగఢ్‌వద్ద పురావస్తుశాఖ త్రవ్వకాలలో చియటపడిన శివాజీకాలపు అవశేషాల ప్రదర్శనాలయానికి శ్రీ నాయక్ ప్రారంభోత్సవం జరిపారు.

యుద్ధతంత్ర నిపుణుడుగా శివాజీ ప్రతిభను ప్రస్తావిస్తూ వియత్నామ్‌లో జయప్రదమైన గెరిల్లా పోరాట పద్ధతులు 300 సంవత్సరాల క్రితం మొగలులతో పోరాటంలో శివాజీ అనుసరించినవేనని శ్రీ చవాన్ అన్నారు. బ్రిటిష్, పోర్చుగీస్, డచ్ బలాలతో పోరాటానికి ఆయన నౌకా బలాన్ని నిర్మించారని కూడా శ్రీ చవాన్ అన్నారు

మహారాష్ట్ర గవర్నర్, మరిపలువురు కేంద్ర మంత్రులు హెలికాప్టర్‌లో బొంబాయి నుండి రావలసి ఉన్నది కాని వాతావరణ ప్రాతికూల్యం వల్ల రాలేక పోయారు.

వారణాసిలో శివాజీ జీవిత విశేషాలను చూపే చిత్రాల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిగింది.

పూనాలోశివాజీవిగ్రహాన్నిఊరేగించారు.

దేశాన్ని పదవ్టంగా, మతి ప్రమేయరహిత రాజ్యాంగ వ్యవస్థగా, సంపన్నంగా చేయాలనే శివాజీ ఆదర్శాల సాధనకు ఈ సందర్భంగా మరోసారి దీక్ష బూనవలసిందని బొంబాయి శివాజీపార్క్‌లో బహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూరక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తిచేశారు.

నగర సభలో శివాజీకి జోహార్లు

హైదరాబాద్, జూన్ 2 (పి.టి.ఐ)

ఛత్రపతి శివాజీ పట్టాభిషేక త్రిశత వార్షికోత్సవాల సందర్భంగా నేడిక్కడ గొప్ప ఊరేగింపు, పెద్ద బహిరంగసభ జరిగాయి.

ఛత్రపతి శివాజీ తైలవర్ణ చిత్రాన్ని ఏనుగు అంబారీపై ఊరేగించారు. దాన్ని నార్ నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపులో అనేక భజనమండలులు పాల్గొన్నాయి. ఊరేగింపులో పాల్గొన్న వేలాది ప్రజలు "శివాజీకీజయ" అంటూ నినాదాలు, హర్షధ్వానాలు చేశారు

ఊరేగింపు నారాయణగూడాలోని కేశవ మెమొరియల్ హైస్కూలువద్ద ముగియగా అక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో పలువురు ప్రముఖులు ఛత్రపతి శివాజీకి జోహారులు అర్పించారు.

రేవు కార్మికుల విభాగం

న్యూఢిల్లీ, జూన్ 2

రేవు కార్మికుల వ్యవహారాలు చూస్తున్న విభాగాన్ని కార్మికశాఖనుండివేరుచేసినారా, రవాణా శాఖతోజతపరుస్తున్నట్టుతెలిసింది.

భూటాన్ రాజు జిగ్మిసింఘి పట్టాభిషేకోత్సవం

తింపు జూన్ 2 (పి.టి.ఐ)

పదింకల జనాభాకల భూటాన్ రాజ్యం నాలుగవ పరిపాలకునిగా జిగ్మి సింఘి వాంగ్‌చుక్ నేడు పట్టాభిషిక్తులైనారు.

19 సంవత్సరాల వయస్సుగల వాంగ్‌చుక్ పట్టాభిషేకోత్సవం వేడుకలు డెలెన్ బోలింగ్ భవనం నుండి ప్రభుత్వ సెక్రెటేరియెట్ గల తాషి చొజోంగ్ భవనం వరకు 4—5 కిలో మీటర్ల దూరం ఊరేగింపు తీయడంతో ప్రారంభమైనవి. ఈ ఊరేగింపుకు ముందు వరుసలో అలంకృతమైన లెల్లని అశ్వాన్ని ఉంచారు. ఈఅశ్వం వెంట లామాలు, అధికారులు, సంప్రదాయకమైన సైనిక దుస్తులు ధరించిన భూటాన్ సైనికులు శిరస్త్రాణాలను కత్తులు డాలులు ధరించి నడచారు. గాయకులు నృత్యం చేసేవారు మేళతాళాలతో పాటలు పాడారు.

సెక్రెటేరియెట్ భవనానికి వచ్చిన తర్వాత రాజప్రాసాద సైనికులు సైనిక సిబ్బంది రాజుకు వందన సమర్పణచేశారు భవనం మెట్లపై వరకు తివాచి పరచారు.

రాజదర్బారులో వివిధ రాజ్యాల అధిప

(మిగతా 2వ పేజీలో)

వేతనాలు, ధరలవిధానంపై రౌండ్ టేబుల్ సమావేశం

జనసంఘ్ కార్యవర్గ తీర్మానం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ)

ఉపాధి, ఉత్పత్తి, ధరలు వేతనాలు, ఆదాయాల విషయంలో హేతుబద్ధమైన రీతిలో జాతీయ విధానాలు రూపొందించేందుకు ఆర్థిక రంగానికి సంబంధించిన అన్నివర్గాల వారితో రౌండ్ టేబుల్ సమావేశం జరగాలని జనసంఘ్ నేడు పునరుద్ఘాటించింది.

ఇట్టి విధానాలు లేనిపక్షంలో పారిశ్రామిక శాంతికి, ఉత్పత్తి పెరుగుదలకుహామీ ఉండదనే విషయం రైల్వే కార్మికులసమ్మెవల్ల స్పష్టమైనదని పార్టీ కార్యవర్గం నేడిక్కడ ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

"అనాగరికమైన అణచివేత చర్యలు అమలు జరిగినప్పటికీ వీరోచితంగా పోరాడినందుకు" రైల్వేకార్మికులను ఈ తీర్మానంలో అభినందించారు,

ప్రభుత్వం అరెస్టుచేసిన నాయకులు కార్మికులనందరినీ వెంటనే విడుదల చేయాలని, సర్దుబాటులకు అంతరాయం కల్గిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలని ఉద్యమంలో చనిపోయిన లేదా తీవ్రముగా గాయపడిన నాయకుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, సమ్మెకాలానికి జీతాలలో కోత ఉండదని ప్రకటించాలని తీర్మానంలో కోరారు.

సమన్వయ సంఘంతో చర్చలు పునః ప్రారంభించాలని, బోనస్, వేతనాలతో వ్యత్యాసాల తొలగింపు కోర్కెలను సూత్రప్రాయంగా అంగీకరించి వీటిని అమలు చేయడానికి ఆర్థిక రిత్యాగల అవకాశాలను పరిశీలించడానికి పరస్పరం ఆమోదయోగ్యమైనసంయుక్తసంఘాన్ని నియమించాలనికూడా అందులో కోరారు.

కక్ష సాధింపు చర్యలను ఉపసంహరించాలని, రైల్వేసిబ్బంది, వారి కుటుంబాలపై జరిగిన అత్యాచారాలపై సమగ్రంగా న్యాయవిచారణ జరిపించాలని అందులో అభ్యర్థించారు.

రైల్వేసమ్మె కాలంలో మితవాద కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన విచ్ఛిన్నకర వైఖరిని తీర్మానంలో ఖండించారు.

బీహార్ అసెంబ్లీ రద్దు ఉద్యమానికి మద్దతు

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి ఐ)

బీహార్ అసెంబ్లీని రద్దు చేయాలనే అభ్యర్థనను జనసంఘం మరల నేడిక్కడ ప్రకటించింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో బీహార్‌లో ప్రారంభించిన ఆందోళనకు పూర్తిగా సమర్థిస్తామనికూడా జనసంఘ్ నేడు తెలియజేసింది.

బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ ప్ర

(మిగతా 2 వ పేజీలో)

ఎగుమతి ఆర్డర్లున్న పరిశ్రమలకు ఉక్కు, ఆల్కహాల్ కేటాయింపు

ముఖ్యమంత్రి జె. వెంగళరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 2

రాష్ట్రంలో ఖచ్చితమైన ఎగుమతి ఆర్డర్లుకల పరిశ్రమలకు ఇనుము కోటాలలో కొంతభాగాన్ని, ఆల్కహాల్ నిలువలలో కొంతభాగాన్ని కేటాయించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

అఖిలభారత ఉత్పత్తిదారులసంస్థ రాష్ట్రశాఖ వార్షిక సమావేశంలో శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ పైప్రకటన చేశారు.

దేశంలోని మొత్తం ఇనుము ఉత్పత్తులలో రాష్ట్రానికి కేటాయింపులు సమంజసంగానే ఉన్నప్పటికి, వందలాది నామమాత్రపు పరిశ్రమలకు ఇనుము కోటాలను రద్దుచేసి సక్రమ వినియోగదారులైన పరిశ్రమలకే ఇనుమును కేటాయిస్తున్నప్పటికీ అవసరాలకు చాలినంతఇనుము లభ్యం కావడంలేదని ఈ కొరతను తీర్చుకొనడానికి ఎగుమతులను పెంచి విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించుకొని దానిబదులుగా ఇనుమును దిగుమతి చేసుకొనవలసిన అవసరం ఉన్నదనీ శ్రీ వెంగళరావుఅన్నారు.

అలాగే పరిశ్రమలలో మరో ముఖ్యముడి పదార్థమైన ఆల్కహాల్‌కూడా అవసరాలకు చాలినంతగా దేశంలో లభ్యం కావడం లేదనీ, ఈ దృష్ట్యా ఖండసారి మొలాసెస్ పంపిణీని అదుపులోనికి తెవడం

(మిగతా 2 వ పేజీలో)

పేదదేశాలకు 20 కోట్ల డాలర్లమేర సహాయం

యూరప్ ఆర్థిక కమిషన్ ప్రతిపాదన

లండన్, జూన్ 2 (పి.టి.ఐ)

చమురుధరలంగలో సంక్షోభపరిస్థితివల్ల ఆర్థికంగా దెబ్బతిన్న పేదదేశాలకు సహాయం చేయడంకోసం వర్తమాన సంవత్సరంలో అదనంగా 20 కోట్ల 50 లక్షల డాలర్లమేర నిధులను సమకూర్చుకోవాలని యూరప్‌దేశాల ఆర్థికకమిషన్ తన సభ్యదేశాలకు సిఫార్సుచేసింది.

పేదదేశాల సహాయార్థం ఐక్యరాజ్య సమితి అధ్వర్యంలోని ప్రత్యేకనిధికి యూరప్‌దేశాల విరాళం 50 కోట్ల డాలర్లలో భాగంగా ఈ మొత్తాన్నిపరిగణిస్తారు.

సహాయం పొందే దేశాలలో భారతదేశం ఒకటని కమిషన్ ఉపాధ్యక్షుడు సర్ క్రిస్టోఫర్ సోమ్స్ సూచనప్రాయంగా తెలిపారు.

భారతదేశంతోసహా పేదదేశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలుగకపూర్వమే సమితి అధ్వర్యంలో ప్రత్యేక నిధి ప్రారంభమయ్యేట్టు విరాళాలు ఇవ్వకల ఇతరదేశాలకు యూరప్‌దేశాల నిర్వయం ప్రోత్సాహం ఇవ్వకలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

కమిషన్ సిఫార్సుపై యూరప్‌దేశాల మంత్రుల స్థాయి సమావేశం ఈనెల 18వ తేదీన వరిశీలిస్తుంది.

అణుపరీక్షపై ఐ.డి.ఎ. సభ్యుల ఆందోళన

వాషింగ్టన్, జూన్ 2 (రాయిటర్)

అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ (ఐ.డి.ఎ) యూనెల 28వ తేదీన సమావేశమై భారతదేశానికి 112 కోట్లు సహాయాన్ని ఆమోదించినప్పటు, జపాన్, అమెరికా ప్రతినిధులు భారతదేశ అణుసాధన పరీక్షపట్ల ఆందోళన వ్యక్తంచేసినట్టు ఇక్కడ ప్రకటించారు.

అయితే యీ ఇరుదేశాల ప్రతినిధులు భారతదేశానికి రుణం మంజూరు చేయడానికి అభ్యంతరం చెప్పలేదు.

బీహార్ ముఖ్యమంత్రి రాజీనామాకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 2 (పి. టి ఐ)

రాజీనామా ఇవ్వాలని బీహార్ ముఖ్యమంత్రి గఫూర్‌కు, రాష్ట్ర విధానసభను రద్దుచేయాలని గవర్నర్‌కు సలహా ఇవ్వాలని ప్రధాని ఇందిరాగాంధీకి సోషలిస్టు నాయకుడు శ్రీ మధు లిమాయే నేడు కోరారు.

అసెంబ్లీరద్దు సమస్యను వ్యక్తిగత పరువు ప్రతిష్టలతు సంబంధించిన సమస్యగా భావించరాదని ఆయనఒక లేఖలో కోరారు.

దక్కన్ వైన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(న్యూఢిల్లీ) వారు

మెస్సర్స్ పంపానర్ డిస్టిలరీ
హోస్‌పేట్

వారిచే ఉత్పత్తి చేయబడిన

అంకార్ క్వాలిటీ లిక్కర్లకు

Rajshri Wines

మెస్సర్స్ రాజశ్రీ వైన్స్

పత్తర్‌గట్టి, హైదరాబాదు-2

ఫోను నెం 47059 వారిని

హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలతో

తెలంగాణా ప్రాంతానికి సబ్‌డిస్ట్రిబ్యూటర్లుగా

నియమించారని తెలుపుటకు సంతోషిస్తున్నారు:

(BREEZR)

శ్రీశైల శిఖరంపై శివాజీ మహారాజు

విజయ దశమి పర్వదినాన రాయగడం తలుపులు తెరుచుకున్నాయి. యుద్ధభేరి మ్రోగింది. 25,000 మంది అశ్వికులు విజయ యాత్రకు బయలుదేరారు

సైన్యాలు గ్రామాలను దాటుతున్నాయి. కొల్లపుడెక్కల చప్పుడు గ్రామ ప్రజలను మేలుకొలుపుతోంది. స్వరాజ్య సైనికులను చూడగానే వారి భయాలు తొలగిపోయాయి వారు ప్రజలను హింసపెట్టరని ప్రజలకు తెలుసు.

సైన్యాలు కొల్హాపూరువైపు నడిచాయి. పద్నాలు వట్ట శివాజీ మహారాజు మౌనిబాబా దర్శనం చేశారు. ఆ తర్వాత సర్వసేనాపతి హంబీరరావును పిలిపించి "సగం సైన్యం వెంట తీసుకువెళ్లు. తొర్గల్ మీదుగా ధార్వాడ వెళ్ల తర్వాత రాయహూరు వెళ్ళి కృష్ణానదిని దాటి భాగ్యనగర్ (హైదరాబాదు) దగ్గరి మమ్మల్ని కలుసుకో" అని ఆజ్ఞ ఇచ్చారు.

హంబీరరావు బీజాపూరు భూభాగమలను జయించి భాగ్యనగర్ చేరాడు ఊరేగా శివాజీ భాగ్యనగర్ చేరాడు.

శివాజీ ప్రహ్లాదపంత్‌ను పిలిపించి తానిషాతో సమావేశం ఏర్పరచావా?"— అని అడిగాడు.

"ఆయన మొదట మిమ్మల్ని కలియడానికి ఇష్టపడలేదు. చివరకు అక్కున్న, మాదన్నలు వ్యక్తిగతంగా హామీలు ఇచ్చిన మీదట సమావేశానికి అంగీకరించాడు"— అన్నారు పంత్.

నగరమంతనూ అలంకరించవలసిందిగా ఆదేశాలు పంపాడు తానిషా. ఆ ఆదేశాలు అవసరం లేకుండానే ప్రజలు నగరాన్ని శోభాయమానంగా అలంకరించారు. నగరంలోకి వస్తున్న మహారాజుపై బంగారు పూవులు కురిపించారు.

శివాజీ తన సైన్యమంతటినీ కొండ దిగువనే ఉంచి అయిదుగురు సర్దారులతో కోటపైకివచ్చాడు. తానీషా చకితుడైనాడు శివాజీ తన మైత్రిపై ఇంతటి విశ్వాసం ఉంచినందుకు ఉబ్బితబ్బిబ్బయినాడు. శివాజీని కలుసుకుని ఆయన ఉదాత్తవ్యక్తిత్వానికి ముగ్ధుడైనాడు. సహాయం ఇస్తాననే తానీషా వాగ్దానాన్ని పొంది శివాజీ తిరిగి వచ్చాడు.

తానీషా ఇచ్చిన శతఖిల్లాదళంతో శివాజీ దక్షిణ భారత యాత్రకు బయలుదేరాడు. సైన్యాలు కర్నూలులో విడిసినాయి. శివాజీ ఊహాస్య దిశగా ఉన్న పర్వత శిఖరాన్ని చూసి, అది శ్రీశైల పర్వతమని గుర్తించాడు. ఆయన కళ్లు ఉత్సాహంతో మెరిశాయి. నెలరోజుల భాగ్యనగరంలో నిండుగా, విశోధాలతో గడచింది. అయినా అది ఆయన మనస్సుకు తృప్తినివ్వలేదు. శ్రీశైల మల్లికార్జునస్వామిని అర్చించాలని ఆయన నిశ్చయించాడు. "సైన్యాన్ని ఆత్మకూరునికి పంపించి నేరాడు. పరివారంతో శ్రీశైలం బయలుదేరాడు. వారు నాగలోటి చేరేసరికి మధ్యాహ్నమయింది. ఆ తర్వాత వారు భీమంతుల చేరారు. అక్కడ నుండి కొండ ఎక్కడం మరింత కష్టమయింది. క్రిందగా లోతయిన లోయపైన ఆకసాన్ని అంటుతున్న శ్రీశైల శిఖరం

జనార్దనపంత్ ఆ శిఖరాన్ని శివాజీకి చూపుతూ "దాన్ని కైలాసం అనిపిలుస్తారు మల్లికార్జునస్వామిని ఆ శిఖరం నుండి చూచడం ఒక పుణ్యప్రదమగు అనుభూతి" అన్నాడు. మహారాజు భక్తిభావంతో ఆ కైలాస శిఖరానికి వంగి నమస్కరించాడు. మహారాజు త్వరత్వరగా కొండ ఎక్కుతూ ఉంటే జనార్దనపంత్ కొంచెం వెనుకబడ్డాడు. అంతా ఆ శిఖరాన్ని చేరాక అదొక అపూర్వానుభూతి. అచలని స్వచ్ఛమైన గాలి, ఆ గంభీర ప్రశాంతి దిగువనున్న ప్రపంచంతో సంబంధం లేదనే అనుభూతిని కలిగిస్తున్నాయి అంతా ఒక విచిత్ర భావంతో చలించిపోయారు. అది మాటలలో చెప్పలేనిది. అయినా వాస్తవమయినది, బలపత్తరమైనది. గత అనుభవమంతా భ్రమ... అవాస్తవికం. మరి ఏది వాస్తవం? ఏది శాశ్వతం? అది ఈకైలాస శిఖరంపై ఉన్నదా? మల్లికార్జునస్వామి నడుమలో ఉన్నదా?

మహారాజు ముఖం మారిపోయింది. మెరుస్తూన్న ఆయన కన్నులలో ఒక ప్రశాంతత, ఒక దైవీభావన ప్రతి ఫలించింది. ఆయన ముఖం కాంతివంతమయింది.

జనార్దనపంత్ శ్రీశైలంక్షేత్రాన్ని దాని స్థల పురాణాన్ని పర్యటిస్తున్నాడు. మహారాజు మనస్సులో ఒక వింత కోరిక మెదిలింది. ఏదో తనను పిలుస్తోంది... ఆయన అంతర్ముఖుడైనాడు.

మహారాజు ఎవరితోనూ మాట్లాడకుండా ఆలయాన్ని చేరాడు. ఆలయ నిర్మాణం చూచి అంతా విస్తుపోయారు. ఒక పర్వత శిఖరంపైన ఇంతటి భావ్యమైనఆలయాన్ని ఎలా నిర్మించారు? ఆలయ ద్వారములు గుండా ఏనుగులు పోవచ్చు. గోపురమంతా అద్భుత శిల్పాలతో నిండి ఉంది. ఆలయం గోడలు కోటగోడలవలె దృఢంగాఉన్నాయి ఆలయ నిర్మాతలు మంచినీటి చెరువులను కూడా నిర్మించారు.....

"మహారాజా! కృష్ణానది ఇక్కడికి మూడుమైళ్ళ దూరాన ఉంది. దానిని నీలగంగ అనీ, పాతాళగంగ అనీ పిలుస్తారు. మనం ఆ పాతాళగంగలో స్నానం చేసి వద్దాం"— అని సూచించాడు. జనార్దనపంత్. మహారాజు సపరివారంగా కృష్ణానదిని చేరాడు. కృష్ణకు ఇరువైపులా ఎత్తయిన కొండలు. గంగను స్మరింపజేసే విశాలమైన నది, నీటి కెరటాలు నాట్యమాడుతూ వారినిఆహ్వానిస్తున్నాయి అంతా కృష్ణలో స్నానం చేశారు.

ఆ తర్వాత మహారాజు శివలింగాన్ని దర్శించాడు. క్షణంలో సమాధిగతుడైనాడు ప్రాపంచిక మోహపాశములు విడిపోయాయి జీవితం సార్థకమైనదనిపించింది.....

ఆత్మ పరమాత్మ సాన్నిధ్యంలో నిలచింది.

పరివారమంతా మహారాజు కోసం ఎదురుచూస్తోంది ఆయన ఈ సమాధి నుండి వెలికిరాలేదు. ఆయన ప్రశాంతిని భంగంచేసే ధైర్యం ఎవరికుంటుంది?

చివరకు ప్రహ్లాదపంత్ తన ధైర్యాన్నంతా కూడదీసుకుని "మహారాజా! తిరిగి వెళ్ళే సుందు స్వామివారికి ఏయే పూజలు జరగాలో సెలవిస్తారా?" అని అడిగాడు.

మహారాజు కళ్ళు తెరవాడు. ఆయన దృష్టి దూరాన ఎక్కడో లగ్నమై ఉంది "పద్దు తిరిగి వెళ్ళే విషయం ప్రస్తావించకు... మేమిక్కడే ఉండిపోతాం"— అన్నాడు ప్రశాంత స్వరంతో.

ఇక్కడే ఉండి పోతారా? మరి సైన్యం మాటేమిటి? స్వరాజ్యం మాటేమిటి?

అంతా నిశ్శబ్దులైనారు. మహారాజులోని సాధువు మేల్కొన్నాడు. ఆయన తన రాజ్యాన్ని,తనసర్వస్వాన్ని వదులుకోవాలని అనుకున్నాడు. ఆయన జీవితంలోని ఒక విషమ ఘడియ వచ్చింది. అది ఒక వ్యక్తి జీవితంలో అమృత ఘడియయే కావచ్చు. కాని స్వరాజ్యంపై గొర్రెలిపెట్టు కావచ్చు.

మరి ఏమిటి కర్తవ్యం? మహారాజుకు పాలకుడుగా తన ధర్మాన్ని విడనాడరాదు ఎలా? ఆయనను తిరిగి ఈ ప్రపంచంలోకి— ఆయన నేతృత్వం ఎంతగానో అవసరమైన ఈ ప్రపంచంలోకి తేవడం ఎలా?

వేచి ఉండడం, ఆశించడంవినా మార్గం లేదు. ఈ ఆధ్యాత్మికతా తరంగం అణగుతుందని ఆశించడం వినామార్గం లేదు.

ఆ రాత్రి గడచింది ఉషోదయం అయింది. ప్రహ్లాదపంత్ మరోసారి ప్రయత్నించి చూచాడు. "మహారాజా! మనం త్వరగా తిరిగివెళ్ళాలి.మీరక్కడేఉన్నారు. సర్వసేనాపతి ఇక్కడే ఉన్నారు..."

"మీరంతా వెళ్లిపోవాలి"— అని ప్రశాంతంగా జవాబిచ్చాడు మహారాజు.

"మహారాజు లేకుండానా?"

"మీవు మీ మహారాజును ఏరోజకనాడు వదులుకోవలసిందే కదా!"

"ప్రభూ! మరి స్వరాజ్యం సంగతి?"— అన్నాడు జనార్దనపంత్.

"మేము ఇంకెంతకాలం రాజ్యాన్ని సేవించగలం? మేము లేకపోయినా రాజ్యం నడుస్తుంది. రామచంద్రుని తర్వాత అయోధ్య నశించలేదు. శ్రీకృష్ణుని తర్వాత ద్వారక నశించలేదు. ఒక శివాజీ మరణిస్తే.....

"వద్దు ప్రభూ! మేము మీ నోటి నుండి ఇటువంటి అపశకునపు మాటలను వినలేము"— అన్నాడు హంబీరరావు మధ్యలోనే అందుకుని.

మహారాజు చిరునవ్వుతో అన్నారు— "హంబీరరావ్! నీవు ఎన్నో యుద్ధాలు చూచావు. అయినా మరణం అపశకునమని భావిస్తున్నావా? శుభం... అశుభం..... ఇవన్నీ మానవుని కల్పనలు. జీవితంఅంతటి అల్పమైనదయితే, ఒక క్షణ వేటుకు నశించేదయితే మనం దాన్ని గురించి ఎందుకు విచారించాలి?"

ఆ మాటలకు అంతా అవాక్కులయారు. అయినా జనార్దనపంత్ ధైర్యం చేసి తుది ప్రయత్నం చేశాడు. "ప్రభూ! మీద తిరిగి రాకపోతే మహారాణి ఏమవుతుంది?"— అన్నాడు.

"జనార్దనపంత్! తాను ప్రేమించిన వారు దూరమైనా జీవించగలిగా మానవునికి తెలుసు. మనం ఎవరినీకోల్పోము... మా తలిగారు లేనిదే జీవించలేమని మేము అనుకున్నాము. జిజాసాహెబ్‌వెళ్లిపోయింది శహాజీరాజే వెళ్లిపోయారు...తానాజీ గతించాడు. బాజాప్రభు గతించాడు. సన్నిహితులు మరణిస్తారు. అయినా ప్రపంచం నవ్వుతూ, త్రుళ్లుతూ సాగిపోతుంది. అట్టి ప్రపంచాన్ని మనమెందుకు ప్రేమించాలి? నేడు శ్రీ మల్లికార్జునస్వామి సన్నిధిలో మేమీ బంధనాలన్నింటి నుండి విడి వచ్చాం జీవితమంటే మమకారం లేదు...మృత్యువంటే భయం లేదు... మేమీ దివ్యానుభూతిని వదులుకోము. మాకు తిరిగి వెళ్ళాలని లేదు... శంభురాజేను సింహాసనంపై ఉంచి రాజ్యాన్ని పాలించండి"— అన్నాడు మహారాజు.

ఈ మాటలతో అనుచరులంతా నిస్సహాయులైనారు. ఇక చేయదగిందేమీ లేదు— వేచి ఉండడం, ప్రార్థించడం వినా...

వాడు తమ నాయకుడు లేకుండా తిరిగి పోకూడదని నిశ్చయించుకున్నారు. వారం గడిచింది. తొమ్మిదవనాడు మహారాజు తన కార్తిక ఆలోచనతో అందరినీ భయభ్రాంతులను చేశాడు.

"పంత్, మీరింక ఎక్కువకాలం వేచి ఉండవసరం లేదు. మేము రేపే శివునికి అర్చన జరుపదలచాం"— అన్నాడు మహారాజు తన నిర్ణయాన్ని.

"ఈర్ష్యయడు మన ప్రార్థనలను ఆలకించాడు" అన్నాడు జనార్దన పంత్." నన్నొక రోజు ఆగనివ్వండి"అని మహారాజును కోరాడు."

"ఎందుకు?"

జనార్దనపంత్ మౌనం వహించాడు.

"సిగ్గుపడకు పంత్" అన్నాడు శివాజీ మహారాజు"

"శివునికి ఒక ఎంద పద్మాలను అర్పించాలని ఉంది"

ఒక పద్మానికి బదులుగానా?" అని అడిగాడు మహారాజు నవ్వుతూ. "అయితే అంతా ఒకరోజు ఆగుదాం" అన్నాడు.

"వద్దు ప్రభూ! మీరంతా వెంటనే బయలుదేరాలి.

"మేము తిరిగి ఆ మహార్చననుగురించి ఆలోచిస్తామని మీరు భయపడుతున్నారా? అది జరుగదు. భవానీ మాత వద్దన్నది. ఈ భూమిపై భగవానుని రాజ్యం స్థాపితం కావడం భగవదేచ్ఛ.

—: స్వేచ్ఛానువాదం :-

శ్రీ కందప్ప రామచంద్రరావు

శ్రీమతి కవితా నర్వానే

త్సించి చూచాడు. "మహారాజా! మనం త్వరగా తిరిగివెళ్ళాలి.మీరక్కడేఉన్నారు. సర్వసేనాపతి ఇక్కడే ఉన్నారు..."

"మీరంతా వెళ్లిపోవాలి"— అని ప్రశాంతంగా జవాబిచ్చాడు మహారాజు.

"మహారాజు లేకుండానా?"

"మీవు మీ మహారాజును ఏరోజకనాడు వదులుకోవలసిందే కదా!"

"ప్రభూ! మరి స్వరాజ్యం సంగతి?"— అన్నాడు జనార్దనపంత్.

"మేము ఇంకెంతకాలం రాజ్యాన్ని సేవించగలం? మేము లేకపోయినా రాజ్యం నడుస్తుంది. రామచంద్రుని తర్వాత అయోధ్య నశించలేదు. శ్రీకృష్ణుని తర్వాత ద్వారక నశించలేదు. ఒక శివాజీ మరణిస్తే.....

"వద్దు ప్రభూ! మేము మీ నోటి నుండి ఇటువంటి అపశకునపు మాటలను వినలేము"— అన్నాడు హంబీరరావు మధ్యలోనే అందుకుని.

మహారాజు చిరునవ్వుతో అన్నారు— "హంబీరరావ్! నీవు ఎన్నో యుద్ధాలు చూచావు. అయినా మరణం అపశకునమని భావిస్తున్నావా? శుభం... అశుభం..... ఇవన్నీ మానవుని కల్పనలు. జీవితంఅంతటి అల్పమైనదయితే, ఒక క్షణ వేటుకు నశించేదయితే మనం దాన్ని గురించి ఎందుకు విచారించాలి?"

ఆ మాటలకు అంతా అవాక్కులయారు. అయినా జనార్దనపంత్ ధైర్యం చేసి తుది ప్రయత్నం చేశాడు. "ప్రభూ! మీద తిరిగి రాకపోతే మహారాణి ఏమవుతుంది?"— అన్నాడు.

"జనార్దనపంత్! తాను ప్రేమించిన వారు దూరమైనా జీవించగలిగా మానవునికి తెలుసు. మనం ఎవరినీకోల్పోము... మా తలిగారు లేనిదే జీవించలేమని మేము అనుకున్నాము. జిజాసాహెబ్‌వెళ్లిపోయింది శహాజీరాజే వెళ్లిపోయారు...తానాజీ గతించాడు. బాజాప్రభు గతించాడు. సన్నిహితులు మరణిస్తారు. అయినా ప్రపంచం నవ్వుతూ, త్రుళ్లుతూ సాగిపోతుంది. అట్టి ప్రపంచాన్ని మనమెందుకు ప్రేమించాలి? నేడు శ్రీ మల్లికార్జునస్వామి సన్నిధిలో మేమీ బంధనాలన్నింటి నుండి విడి వచ్చాం జీవితమంటే మమకారం లేదు...మృత్యువంటే భయం లేదు... మేమీ దివ్యానుభూతిని వదులుకోము. మాకు తిరిగి వెళ్ళాలని లేదు... శంభురాజేను సింహాసనంపై ఉంచి రాజ్యాన్ని పాలించండి"— అన్నాడు మహారాజు.

ఈ మాటలతో అనుచరులంతా నిస్సహాయులైనారు. ఇక చేయదగిందేమీ లేదు— వేచి ఉండడం, ప్రార్థించడం వినా...

వాడు తమ నాయకుడు లేకుండా తిరిగి పోకూడదని నిశ్చయించుకున్నారు. వారం గడిచింది. తొమ్మిదవనాడు మహారాజు తన కార్తిక ఆలోచనతో అందరినీ భయభ్రాంతులను చేశాడు.

"పంత్, మీరింక ఎక్కువకాలం వేచి ఉండవసరం లేదు. మేము రేపే శివునికి అర్చన జరుపదలచాం"— అన్నాడు మహారాజు.

"ఈర్ష్యయడు మన ప్రార్థనలను ఆలకించాడు" అన్నాడు జనార్దన పంత్." నన్నొక రోజు ఆగనివ్వండి"అని మహారాజును కోరాడు."

"ఎందుకు?"

జనార్దనపంత్ మౌనం వహించాడు.

"సిగ్గుపడకు పంత్" అన్నాడు శివాజీ మహారాజు"

"శివునికి ఒక ఎంద పద్మాలను అర్పించాలని ఉంది"

ఒక పద్మానికి బదులుగానా?" అని అడిగాడు మహారాజు నవ్వుతూ. "అయితే అంతా ఒకరోజు ఆగుదాం" అన్నాడు.

"వద్దు ప్రభూ! మీరంతా వెంటనే బయలుదేరాలి.

"మేము తిరిగి ఆ మహార్చననుగురించి ఆలోచిస్తామని మీరు భయపడుతున్నారా? అది జరుగదు. భవానీ మాత వద్దన్నది. ఈ భూమిపై భగవానుని రాజ్యం స్థాపితం కావడం భగవదేచ్ఛ.

—: స్వేచ్ఛానువాదం :-

శ్రీ కందప్ప రామచంద్రరావు

అనుబంధ పరిశ్రమల స్థాపనలో ప్రోత్సాహం

స్థానికులకు అవకాశాలపై కేంద్ర మంత్రి వివరణ

మచిలీపట్నం, జూన్ 2 (పి. టి. ఐ)

పారిశ్రామికి లైసెన్సుల విధానం క్రింద ఎగుమతులకు తోడ్పడే అనుబంధ పరిశ్రమల్ని ఏర్పాటు చేయడంలో స్థానికులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్రరక్షణ ఉత్పత్తుల శాఖ మంత్రి శ్రీ శుక్లా నిన్న ఇక్కడ అన్నారు.

కృష్ణా జిల్లా వాణిజ్య మండలి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

మచిలీపట్నంలోని ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని రక్షణశాఖ పూర్తిగా తీసివేసి దన్నతర్వాతఉత్పత్తినివిస్తరింపజేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ శుక్లా చెప్పారు.

అల్యూమినియం పంపిణీ క్రమబద్ధం చేయాలని కేంద్రానికి అభ్యర్థన

విజయవాడ, జూన్ 2 (పి.టి.ఐ)

పరిశ్రమలు వాడే అల్యూమినియం దిమ్మల ఉత్పత్తిపై నిర్బంధాలను సరళీకరించాలనీ, అల్యూమినియం పరికరాలను తయారుచేసే పరిశ్రమలకుఅల్యూమినియం పంపిణీని క్రమబద్ధం చేయాలనీ మొన్న ఇక్కడ జరిగిన అల్యూమినియం పరిశ్రమ ప్రతినిధుల సమావేశం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

యుజీబ్‌కు మాతృ వియోగం

ఢాకా, జూన్ 2 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ తల్లి శ్రీమతి సహీరాఖాతున్ మొన్నటంగిపారాలోమరణించినట్టు బి.ఎస్.ఎస్ వార్తా సంస్థ ప్రచురించినది. ఆమె వయస్సు 65 సంవత్సరాలు.

ఇండియాపై ఆర్థిక ఆంక్షలకు జపాన్ యత్నాల వైఫల్యం

టోక్యో, జూన్ 2 (పి.టి.ఐ)

ఇటీవలి జరిగిన అణుశక్తి పరీక్షను పురస్కరించుకొని భారతదేశంపై అంతర్జాతీయంగా ఆర్థిక ఆంక్షలు విధించేటట్టు చూడాలని జపాన్ చేసిన ప్రయత్నాలు బెడ్డుకాగా ఇండియాకు సహాయం కొనసాగించడంలోఇబ్బందులున్నాయని చెప్పుతున్నదేశాలు అమెరికా జపాన్‌రెండు మాత్రమే మిగిలిపోయాయి.

జపాన్ ప్రయత్నాలకు ఏదేశం నుండి కూడా సుముఖత్వం వెల్లడికాలేదు.అయినా భారత సహాయకసంస్థ సమావేశం పారిస్‌లో జరిగినప్పుడు సమాలోచనలు కొనసాగగలవని ఇక్కడి అధికారుల ద్వారా తెలియవచ్చింది.

భారతదేశాన్ని వ్యతిరేకించడానికి అమెరికాతో హాటుమరోదేశమేదైనా అనుకూలత తెలిపితే ఎప్పుడు జపాన్ ఒక్కటే ఏ చర్య తీసుకోవడానికి సాహసించదని అభిజ్ఞ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

వెనుకబడిన తరగతుల అభ్యర్థుల రిజర్వేషన్ల విషయంలో హామీ కైవిజ్ఞప్తి

కర్నూల్, జూన్ 2 (పి.టి.ఐ)

ప్రభుత్వసంస్థలలోను, ప్రభుత్వ సంబంధమైన సంస్థలలోను వెనుకబడిన తరగతులవారి హరిజనుల రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఉత్తర్వులను గట్టిగా అమలుజరుపుతామని హామీ ఇవ్వాలని రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధిసంఘం అధ్యక్షుడు శ్రీ కె. బి. నర్సప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలధం వెంగళరావును కోరారు.

ఈ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను అధికారులు సాధించడంలేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఎరువుల ధర హెచ్చింపు వల్ల చిన్న రైతులపై అధిక భారం

ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించాలని ఎన్.జి.రంగా విజ్ఞప్తి

నిర్మల్‌టోలు, జూన్, 2 (పి. టి. ఐ)

రసాయనిక ఎరువుల ధరల హెచ్చింపు "విపరీతం, అధికాభోత్పత్తికి ప్రతికూలం" అని వర్ణిస్తూ ప్రభుత్వ నిర్ణయం పట్ల గ్రామీణ ప్రజల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎన్ జి. రంగా నేడు తమ నిరసన తెలిపారు.

ఈ నిర్ణయం వల్ల చిన్న రైతులు అధిక భారానికి గురి కాగలరనీ, అందుచేత ఆ నిర్ణయాన్ని విరమించవలసిందని ప్రధాని ఇందిరా గాంధీకి ఆయన విజ్ఞప్తి చేశారు. "తుతిలోగాపిచర్యకు కారకులెవారైనా సరే రైతులకు కాని, ప్రధానికి కాని మిత్రులు కారు" అని ఆయన అన్నారు.

దీని వల్ల దళారులు, అధికారుల లాభార్జనతో రైతులపై భారం 800 కోట్లరూపాయల మేరకు పెరుగగలదని ఆయన అన్నారు.

ఇప్పటికే ప్రజలు ఊపిరి సలపరానంతగా పరిణమించినధరల పరిస్థితిపై ఈ నిర్ణయం వల్ల కలిగే దుష్ప్రచారం గురించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిక చేయగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు

వేతన సంఘాలు, నమ్మెల పలితంగా ఒక వైపున పట్టణాలలోని ఉద్యోగులకు ఎన్ని రాయితీలు కలిపిస్తూ మరోవైపున సన్నకారు రైతులపై ఈ విధంగా భారం పెంచడం న్యాయం కాదని ఆయన అన్నారు.

'ఇండియాకు సహాయం ఆపే అవకాశం లేదు'

జపాన్ మంత్రి టోగో ప్రకటన

కలకత్తా, జూన్, 2 (పి.టి.ఐ)

అణుశక్తి సాధనం పరీక్షవల్ల భారతదేశానికి సహాయం అందజేసే కార్యక్రమంలో ఆకస్మిక మార్పు జరిగే అవకాశం అంతగా లేదనీ, ఈ పరీక్ష, ఆర్థిక సహాయం అనేవాటిని వేర్వేరు అంశాలుగా పరిగణిస్తా"యనీ జపాన్ విదేశాంగశాఖ ఉపమంత్రి టోగో ఇక్కడ చెప్పారు.

టోటాన్ వెడుతూ నిన్న ఇక్కడ పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు. అణుశక్తి సాధనాన్ని పరీక్షించగల దేశానికి ఆర్థిక సహాయం ఎందుకనేభావం ప్రజలలో ప్రబలితే మాత్రం సహాయం అందజేయడంసులభం కాదనీ, అయితే రానున్న పరిణామాలను తాను ఈమాట చెబుతున్నట్టుభావించరాదనీ ఆయన వివరించారు.

లాహోర్ సమీపంలో రెండు ముస్లిం వర్గాల మధ్య సంఘర్షణ

లాహోర్, జూన్ 2 (రాయిటర్)

పంజాబ్‌లో రెండు ముస్లిం వర్గాలమధ్య ఘర్షణ ఫలితంగా ఐదుగురు మరణించారు. మరో ఐదుగురు గాయపడ్డారు.

లాహోర్‌కు 67 కిలోమీటర్ల దూరంలోని గుజ్రన్‌వాలా పట్టణంలో ఈ సంఘర్షణలు జరిగాయి.

పార్వతి కృష్ణన్ ప్రభృతుల విడుదల

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ)

రైల్వే సిబ్బంది సమ్మె సందర్భంగా రక్షణ నిబంధనలక్రిందఅరెస్టయినశ్రీమతి పార్వతీకృష్ణన్, బి. డి. జోషి, శ్రీకృష్ణ మొన్న బీహార్ జైలునుండ విడుదలైనారు.

ఒక్కొక్కరూ 3 వేల రూపాయల పూచీకత్తు ఇచ్చి ఆ నాయకులు విడుదలైనారు.

కత్తిసారా కేసులో మరి ముగ్గురి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2

గుంటూరుజిల్లా కత్తిసారా ప్రమాదం కేసులో మరి ముగ్గురు వ్యక్తులను గతబుధవారంనాడు మంగళగిరిలో అరెస్టు చేసారు.

ప్రమాదాలు జరిగిన ప్రాంతంలో సారా సరఫరా చేసే కంట్రాక్టరు వద్దపనిచేసే ఈ ముగ్గురిపేర్లు: ఉప్పల గంగాధరరెడ్డి, తిప్పన రామచంద్రరెడ్డి, వర్గల విశ్వంరెడ్డి

27 నుండి రష్యాలో నిక్సన్ పర్యటన

వాషింగ్టన్, జూన్ 2 (పి. టి. ఐ)

ప్రెసిడెంట్ నిక్సన్ ఈనెల 27వ తేదీ నుండి రష్యాలో అధికార పర్యటన జరుపనున్నట్టు వైట్‌హౌస్ మొన్న ఇక్కడ ప్రకటించింది.

ఆయన వారంరోజులపాటు ఈ పర్యటన జరుపుతారని భావిస్తున్నారు.

ఈ సమయంలో ఆయన ఇరుదేశాల మధ్య సంబంధాల గురించి, ప్రపంచ సమస్యల గురించి సోవియట్ నాయకులతోను కమ్యూనిస్టుపార్టీ అధినేత శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌తోను చర్చలు జరుపుతారు.

బీబీపేటలో ముగ్గురు వర్తకుల అరెస్టు

హైదరాబాద్, జూన్ 2 (ఏ.ఎన్.ఎస్)

నిఘా విభాగం సిబ్బంది గత బుధవారాలు రెండురోజులు నిజామాబాద్ జిల్లా బీబీపేటలో దాడులుచేసి ఎరువుల అక్రమ నిల్వలను బియ్యం అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకొని ముగ్గురు వర్తకులను అరెస్టుచేసి వారిపై కేసు పెట్టారు.

వెంకటేశం అను ఎరువుల వర్తకుని దుకాణం సోదాచేసి 24700 రూపాయలు విలువచేసే 215 బస్తాల అక్రమ నిల్వను స్వాధీనం చేసుకొని అతనిని అరెస్టు చేసారు.

వెంకటేశ్వరరైస్ మిల్లుపై మెరుపుదాడి చేసి 37880 రూపాయలు విలువచేసే278 క్వింటాళ్ళ వరిధాన్యం, 56 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకొని తమిళ్లుయుజ మానులు శ్రీ వెంకటేశం, శ్రీ టి.నాగరాజ్‌లను అరెస్టుచేసి వారిపై కేసు పెట్టారు.

జయప్రకాశ్‌కు పాట్నాలో స్వాగతం

పాట్నా, జూన్ 2 (పి.టి.ఐ.)

వెల్లూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణకు చేరాడుతుంది ప్రజలు యువకులు, విద్యార్థులు విమానాశ్రయం వద్ద బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు.

భారత సంపూర్ణ సమితికి చెందిన విద్యార్థులు యువకులు ముందుకు చొచ్చుకొనివెళ్ళి "లోకనాయక్ జయప్రకాశ్ జిందాబాద్" "విధానసభ భంగకరి" అంటూనినాదాలు చేశారు.

బాగా అలసి ఉన్నట్టు కన్పించిన శ్రీ జయప్రకాశ్ ముకుళిత హస్తాలతో అందరికీ ప్రత్యభివాదం చేశారు. "త్రిస్థాపార్ మిజానాపై" (అవినీతిని నిర్మూలించాలి) నయాబిహార్ బనానాపై, (నవ బిహార్‌ను నిర్మించాలి); ఇందిరాహాపీ నహీచలేగీ; (ఇందిర రాజ్యం సాగదు) అన్న నినాదాలతో జరం హర్షధ్వానాలు చేశారు.

శ్రీ జయప్రకాశ్ ప్రతికా విలేకరులను కలుసుకోవడానికి నిరాకరించారు. ఇప్పుడు నాఆరోగ్యం బాగానే ఉంది గాని డాక్టరు మూడు మాసాలు విశ్రాంతి తీసుకొమ్మని చెప్పారు" అని శ్రీ జయప్రకాశ్ చెప్పారు.

బీహార్ రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయాలని కోరుతూ కోటిమంది సంతకాలుచేసిన మహాపిజ్ఞాపనపత్రాన్ని గవర్నరుకు సమర్పించడానికి జూన్ 5న జరిగే ఊరేగింపునకు నాయకత్వం వహించనున్న శ్రీ జయప్రకాశ్ 41 రోజుల తర్వాత పాట్నాకు తిరిగివచ్చారు. ఏప్రిల్ 23న ఆయన వెల్లూరుకు వెళ్ళారు.

వచ్చే బుధవారంనాడు అనేక ప్రదర్శనలు, వ్యతిరేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కాబట్టి పోలీసులు నేటినుండి 24 గంటలు గస్తీ తిరుగుతున్నారు. నగరంలో 50 కాపలాకేంద్రాలు ఏర్పాటుచేశారు.

జయప్రకాశ్‌కు కాంగ్రెస్ ఎం. పీ. ల విజ్ఞప్తి

దేశంలో సంక్షోభస్థితి ఉన్న తరుణంలో బీహార్ అసెంబ్లీని రద్దుచేయాలని పట్టుపట్టకుండా ప్రభుత్వంతో సహకరించాలని 11 మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ జయప్రకాశ్‌కు విజ్ఞప్తి చేశారు.

ఉన్నత పాఠశాలలు 13న పునః ప్రారంభం

హైదరాబాద్ జూన్ 2 (ఎ. ఎన్. ఎస్)

జంటనగరాలలోని ఉన్నత పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం ఈ నెల 13వ తేదీన పునఃప్రారంభ మవుతాయి.

ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలు (ఆర్ట్స్ అండ్ సైన్స్) జూలై 1 న పునః ప్రారంభమవుతాయి.

నిర్మల్‌లో హరిజన కాలనీ ప్రారంభోత్సవం

నిర్మల్ జూన్ 2

నిర్మల్‌లో హరిజనుల కోసం నిర్మించిన కాలనీకి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

54 వేల రూపాయలతో నిర్మించిన ఈ కాలనీలో 30 ఇళ్ళు ఉన్నాయి.

కాలనీలో 5 వేల రూపాయల ఖర్చుతో గొట్టపు బావిని కూడా త్రవ్వించారు. కాలనీ వాసులకు 30 గేదెలను ఇచ్చారు.

శ్రీ వెంకటకృష్ణారావు ఈ సందర్భంలో మాట్లాడుతూ, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పెక్కు పథకాలను చేపడుతున్నదని అన్నారు.హరిజనులు ఆనారోగ్యకరమైన దురలవాట్లను మానుకోవాలని అన్నారు

డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి, సైన్స్ లేబొరేటరీ నిర్మాణానికి ఉదారంగా గ్రాంట్లను మంజూరు చేయాలని మాజీ మంత్రి శ్రీ సర్వారెడ్డి మంత్రిని కోరారు.

నిర్మల్ సమితి అధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి, భవనాలు లేని పాఠశాలకు భవనాల నిర్మాణానికి, షెడ్యూల్డు కులాలు, వెనుక బడిన తరగతుల విద్యార్థులు నిరాటంకగతమ విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి హాస్టలే నిర్వహణకు మంజూరీని ఇవ్వాలని అభ్యర్థించారు.

ప్రపంచ కవితాగోష్ఠికి నగరంనుండి ఉర్దూకవి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2

అంతర్జాతీయ కవితా సంమంజూన్ 7 నుండి మద్రాసుల

KANGAROO

ఎలక్ట్రికల్ పరికరాలు మరియు నీల్యానియా ట్యూబులు మరియు బల్బులు సంపాదించండి:

సుసుమ్ ఇండస్ట్రీస్ (ఎలక్ట్రికల్ డివిజన్), 15 అంతస్తు
(కాదర్ మూల్ హైమ్యూలు సందు)
హైదరాబాద్, ఫోన్: 87184.

NSF

టెండరు ప్రకటన

7 నుండి 8 టన్నుల హెవీ ఎం. ఎస్. స్క్రాప్, మరియు 20 టన్నుల ఎం.ఎస్. మీడియం స్క్రాప్ మరియు మరియు 10 టన్నుల ఎం. ఎస్. లైట్ స్క్రాప్ 'యదాతథస్థితి' అమ్ముటకు సీలువేయబడిన టెండరు కోరబడుచున్నవి.

అభిలాషగల పార్టీలు హైదరాబాదులోని షక్కర్‌నగర్‌లో గల మా ఫ్యాక్టరీస్థలంలో తనిఖీ చేసుకోవచ్చును. మరియు టెండర్లను 21-6-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోగా అందజేయాలి. టెండర్ల టెంట్ ప్రతిబిడుకు ఎం.టి.కి రు.50/-ల చొప్పున ధరావతు పైకం చెల్లించాలి.

వరతులు మరియు నిబంధనలను దిగువ సంతకంచేసిన వారి నుండి పొందవచ్చును.

సోర్స్ అండ్ పర్చేజ్ మేనేజర్
ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
షక్కర్‌నగర్, నిజామాబాదుజిల్లా, ఆం.ప్ర

గొప్ప సుఖరోగనివారణ

స్త్రీలకు, పురుషులకు, పెండ్లి అయిన వారు, పెండ్లికానివారు, డాక్టర్ చౌదరి (Sexologist) ను సంప్రదించండి దాంపత్యజీవితము సుఖమయంచేసుకొనండి.

సమయము: ఉ॥ 9 నుండి మ॥ 12-30 వరకు మరియు సా॥ 5-00 నుండి రా॥ 8-30 వరకు.

రాయల్ డిస్పెన్సరి
మొదటి అంతస్తు, నవరంగ్ టాకీస్ఎదుట,
హైదరాబాద్.

PEOPLES TUTORIAL COLLEGE
Gunfoundry Road, Hyderabad,
Join with Confidence for:
1. Osmania Matric
Nov., '74/April. '75
2. Intermediate
Arts & Commerce
March. '75
3. B.A., B.Com.
Parts I And II.
Nov., '74
4. K.G. & Primary
Dr. Y. Vithal Rao,
M.A., Ph.D., B.Ed.,
(Principal).

బనారసు.ధర్మావరం కంజీవరం
మొదలగునమ్మకమైనపట్టువస్త్రాలు లభించును
వెంకటరాజయ్య చీరల షాప్
కోఠి, హైదరాబాద్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు ప్రకటన

దిగువ పేర్కొన్న పనులకు పి. డబ్ల్యు. డి లో రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు ప్రముఖ కంపెనీల నుండి దిగువ సంతకం చేసినవారిచే సీలు చేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

పని పేరు	టెండరు ఖరీదు	బయానా డిపాజిట్	కాంట్రాక్టు పనిచేయు కాలం	టెండరు ఫారం ధర	టెండర్లు స్వీకరించు చివరి తేదీ
	రు.	రు.		రు.	
1. తమ్మలపాడ్ డైవ్ క్వార్టర్లు 20 నం. మరియు కెడ్ పికెనెం 1 ఇన్‌క్లయిన్‌లో 1 నెం. పీపుల్ స్క్వాడ్ పికె నెం. 1 ఇన్‌క్లయిన్‌లో 1 నెం. బ్యాంక్ కెనిన్ ఇన్‌క్లయిన్‌లో 1 నెం. నల్-సేపన్ ఇన్‌క్లయిన్‌లో 1 నెం. క్లర్క్‌వేడ్ మరియు సెట్టింగ్ డ్యాంక్ మరియు పంపుహౌస్ నుండి గురు పిల్మాను బొగ్గుగనులు	1,72,900	3,400	20	కాంట్రాక్టు ఇచ్చిన తేదీ నుండి ఆరు నెలలు

1. టెండర్లు 21-6-1974వ తేదీ వరకు స్వీకరింపబడును.
2. టెండర్లు కొత్తగూడెంలో 24-6-1974వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటలకు తెరువబడును.
3. టెండరు ఫారాలను, సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) ది సింగరేణి కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు కార్యాలయము నుండి 20-6-74వ తేదీవరకు పనిచేయు ఏ రోజైనా కార్యాలయపు వేళల్లో ఉదయం 10-00 నుండి 4-00 గంటల వరకు ఎకౌంట్స్ ఆఫీసర్ నెం. III కు టెండరు ఫారాల ఖరీదును చెల్లించి పట్టరసీదును చూపించి పొందవచ్చును.
4. ధరావతు పైకాన్ని ఎకౌంట్స్ ఆఫీసర్ నెం. III కొత్తగూడెం కాలరీస్ కార్యాలయంలో రొక్కంగానైనా లేదా ప్రభుత్వ సెక్యూరిటీలుగానైనా (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరిట సూచకంగా ఎండార్స్ చేస్తూ డిపాజిట్ చేయాలి. సదరు టెండరు పైకం రసీదు లేదా సెక్యూరిటీలను టెండరు వెంట జతపర్చి, దానికై విడి టెండరును కల్గివున్న సీలు కవరుపై పేర్కొనాలి. లేనిచో టెండరు చెల్లదు. ధరావతు పైకానికిగాను టెండింగ్‌లో వున్న బిల్లులతోసరిచేయమని వచ్చే అభ్యర్థనలు అంగీకరించబడవు.
5. కాంట్రాక్టు సామాన్య నిబంధనలలోని క్లాజ్ నెం. 24 మరియు పేర్కొన్నట్టి గనుల ఏరియా మరియు డెవలప్‌మెంట్ ఏరియాలకు వర్తించే కనీస జీతాల చట్టం ప్రకారం మార్పు చేయబడిన రేట్లుగల ఎపెండెక్స్ 'ఎ'ను కంట్రాక్టర్ల దృష్టికి తెస్తున్నాం. (కంట్రాక్టర్లు పేర్కొన్నట్టి రేట్లు రెండు ప్రాంతాలకు తగని పక్షంలో వారు డెవలప్‌మెంట్ ఏరియాలలో గల పని విలువకు రేట్లు మరియు పనిని నిర్వహించుటకు ఎంత అదనపు శాతం అవుతుందో మరియు గనుల ప్రాంతంలో పని ఎప్పుడు పూర్తవుతుందో తెలియజేయాలి.)
6. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు దిగువ సంతకం చేసిన వారికి హక్కు గలదు.
7. కంట్రాక్టర్లు, టెండరు షెడ్యూలులో జతపర్చిన రిజిస్ట్రేషన్ ఫారాన్ని సక్రమంగా పూర్తి చేసి తమ పేర్లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో రిజిస్టరు చేయించుకొని, మరియు ఫారాన్ని టెండరుతో జతపర్చి పంపాలి.

జనరల్ మేనేజరు
కొత్తగూడెం కాలరీస్
తేది 21-6-74

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ సంస్థ)

ప్రకటన

"పాల సరఫరా-అమ్మకం ధర"

ఉత్పత్తి అధిక శరీరు అయిన దృష్ట్యా 5-6-74 నుండి ఉత్పత్తిదారులకు చెల్లించు నట్టి పాల కొనుగోలు ధర ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు హెచ్చించి యున్నారు.

అదే విధంగా 8% ఫాట్‌తో టోన్డ్ మిల్క్ నీలిరంగు అల్యూమినం మూతలతో గల సీసాలలో జంటనగరాలలో లీటరు రు. 1-70 లేదా అర్ధ లీటరు 0-85 పైసలకు సరఫరా చేయబడును.

డాక్టర్ ఎమ్. పూర్ణచంద్రరావు
జనరల్ మేనేజర్, హైదరాబాద్ డైరీ,
లాలాపేట-హైదరాబాద్-40

టెండరు ప్రకటన

హైదరాబాద్ లైమ్‌ను సరఫరాచేయుటకు సీలు చేయబడిన టెండర్లు ఈ కార్యాలయమునకు 17-6-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లు కోరబడుచున్నవి.

ఒండరు షెడ్యూళ్ళను జనరల్ మేనేజరు హైదరాబాదు డైరీ, లాలాపేట, హైదరాబాదు నుండి కార్యాలయపు వేళల్లో 3-6-74 నుండి 17-6-74వ తేదివరకు పనిచేయు ఏ రోజునైనా ఈ కార్యాలయపు క్యాష్ సెక్షన్‌లో రు. 10/-లను చెల్లించి గాని లేదా ఎకౌంట్స్ ఆఫీసర్ హైదరాబాదు డైరీ, హైదరాబాదు పేరిట డ్రాఫ్ట్ బ్యాంక్ డ్రాఫ్ట్‌గా గాని పంపి పొందవచ్చును.

టెండర్లు 17-6-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు స్వీకరింపబడును. మరియు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును.

(సం) జనరల్ మేనేజర్
హైదరాబాదు డైరీ
హైదరాబాదు

సౌత్ సెంట్రల్ రైల్వే

టెండర్ ప్రకటన నెం 1/74

టెండరు నెం. ఎస్. 289/II/కెస్/74-75 (అమ్మకం)

1-7-74 నుండి 30-6-75 తేదివరకు గడువుకు సికింద్రాబాదు రైల్వే ప్రింటింగ్ ప్రెస్‌లో లభ్యమయ్యే 75 ఎం. టన్నులు మరియు సికింద్రాబాదు సిఒపిఎస్ కార్యాలయంలో లభ్యమయ్యే 12 ఎం. టన్నుల రద్దీ పేపరు, పేపరు కటింగులు. కాగితం ముక్కలు మరియు పొతరికాగ్జులు వగైరాల అమ్మకానికై నిర్ణీత ఫారంలో సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారాలను కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదు-25 కార్యాలయము నుండి కాపీ ఒకటికి రొక్కంగా రు. 5/-లు (ఐదు రూపాయలు మాత్రమే) మనియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. (కాపీను ఇవ్వబడును) టెండరు ఫారాలు పోస్ట్ ద్వారా పంపినప్పుడు రు. 2/-లను అదనంగా పోస్టలు ఖర్చులకు చెల్లించాలి. టెండర్లు 21-6-74వ తేది 15-00 గంటలకు స్వీకరింపబడును. మరియు అదే రోజున 15-30 గంటలకు తెరువబడును.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
సికింద్రాబాద్

PUB 90/74-75

టెండరు ప్రకటన

ఈ సంస్థ ఉద్యోగులకు (కాంట్రాక్టర్లకు గాను సుమారు 5000 (ఐదువేల) మీటర్ల ఖాకీడ్రిల్ క్లాత్‌ను రెడీ స్టాక్ నుండి సరఫరా చేయుటకు హోల్‌సేల్ డీలర్లు లేదా ఆమోదిత డీలర్లనుండి జనరల్ మేనేజర్, హైదరాబాదు డైరీ, లాలాపేట, సికింద్రాబాదు వారు సీలువేయబడిన టెండర్లు కోరుచున్నారు.

దిగువ వివరాలు కల్గివున్న సీలు చేయబడిన టెండర్లు ఈ కార్యాలయమునకు 10-6-74వ తేది మధ్యాహ్నం 3-00 గంటల్లోగా చేరునట్లు పంపవలెను. కవరు పైన "ఖాకీ వస్త్రం సరఫరాకు టెండరు" అని పేర్కొనాలి.

వివరాలు:-
1. వస్త్రం వెడల్పు
2. మీటరు ఒకటికి రేటు
3. పన్నులు, ఏమైనా
4. సరఫరా చేయుటకు కావలసిన సమయము.
5. వస్త్రం నమూనాని జతపర్చాలి.

టెండర్లు రు. 1,000/-ల ధరావతు పైకం డిపాజిట్‌ను ఎకౌంట్స్ ఆఫీసర్, హైదరాబాదు డైరీ, సికింద్రాబాదు పేరిట డిమాండ్ డ్రాఫ్ట్‌గా చెల్లించి పంపాలి.

ధరావతు పైకం లేకుండా వచ్చిన టెండరు తిరస్కరింపబడును.

టెండర్లు 10-6-74వ తేది మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును.

(సం) ఎం. పూర్ణచంద్రరావు
జనరల్ మేనేజర్
హైదరాబాదు డైరీ

కేరళకు 7500 టన్నుల ధాన్యం సరఫరా

హైదరాబాద్ జూన్ 2 పి. టి. ఐ.

మన రాష్ట్రం నుండి కేరళకు ఈనెలలో 7500 టన్నుల బియ్యం సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఉదయం ఇక్కడ కేరళ ఆహారశాఖ మంత్రి శ్రీ పాల్ పి. మణికి వాగ్దానం చేసారు. వీటిని బట్టి వచ్చే నెలలోకూడా కొంత బియ్యం సరఫరా చేస్తామని కూడా శ్రీ వెంగళరావు ఆయనకు హామీ ఇచ్చారు.

ముఖ్య మంత్రితో సమావేశం ముగించుకొని వచ్చిన తరువాత శ్రీమతి ప్రతిభా విలేకరులతో మాట్లాడుతూ తమ రాష్ట్రానికి సహాయం చేయడానికి సమ్మతించినందుకు ముఖ్య మంత్రి వెంగళరావుకు కృతజ్ఞత తెలియ జేసారు.

కేరళ ఆహార ధాన్యాల కొరతను గురించిన ప్రశ్నకుసమాధానమిస్తూ మామూలుగా నయితే ఈ కొరత 50 శాతమేనని, బియ్యంబాగా పండించే కుట్టనాడు, తిరూరు జిల్లాలలో పంటలు ఈసారి తెగుళ్లవల్ల నష్టపోయాయని, తమిళనాడు, పాండిచేరి రాష్ట్రాలు కూడా కొంత బియ్యం సహాయం చేస్తామని వాగ్దానం చేశాయని, గోధుమలు పంపిస్తామని పంజాబ్ వాగ్దానం చేసిందనీ కేంద్రం కూడా చేయగలిగినంత సహాయం చేస్తూనే ఉందనీ చెప్పారు.

రాష్ట్ర మంత్రిమండలి చట్టబద్ధమైన రేషనింగ్ అమలులో ఉన్నది కేరళ రాష్ట్రంలో నని ఆయన చెప్పారు. పదమూడు వేల రేషన్ షాపుల ద్వారా మనిషికి రోజుకు ఆరు ఔన్సుల చొప్పున ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నారు. కేంద్రం నెలకు ఎనభై శాంతై టన్నుల ధాన్యం ఇస్తున్నది రేషన్ దుకాణాలద్వారావేసే సరఫరాకు ఇదిచాలదు కాబట్టి బహిరంగ మార్కెట్లో కూడా బియ్యం కొనడం జరుగుతుంది. ఈసారి, కుట్టనాడు (తిరూరు జిల్లాలలో పంట దెబ్బతిన్నందువల్ల ఇతర రాష్ట్రాలలో బియ్యం కొనడం చేయడానికి కేరళ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనిఆహారశాఖ మంత్రి శ్రీపాల్‌మణి చెప్పారు.

లక్షాన్ని మించి బియ్యం లెవీ సేకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 2

మన రాష్ట్రంలో బియ్యం లెవీ సేకరణ లక్ష్యం ఆరు లక్షల టన్నులుకాగా ఇప్పటి వరకు ఏడు లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించామనీ, దీనిలో నుండి మూడు లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్రానికిఇచ్చి మిగతా బియ్యాన్ని ఇక్కడ నిల్వ చేసుకొని అవసరం వచ్చినప్పుడు వాడుకుంటామని ముఖ్య మంత్రి శ్రీ జె. వెంగళరావు పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

బియ్యం ధర పెరుగుతున్న విషయం ఆయన దృష్టికి తీసుకొనినాగా, రైల్వేసమ్మె వల్ల బియ్యం లారీలో తీసుకొని వచ్చి నందువల్ల రవాణా ఖర్చులు పెరిగి కాబోటా బియ్యం ధర కూడా పెరిగిందనీ, ఈ పెరుగుదల కాల్పనిక మైనదేనని సమాధాన మిచ్చారు.

ఆలోచాలో కోటా తగిలియున్నబోగస్ ఫ్యాక్టరీల తర్మిట్లను ప్రభుత్వంరద్దుచేస్తున్నదనీ ఇటువంటి ఫ్యాక్టరీలు కొన్నిటిపై అధికారులు ఇప్పటికే దాడి చేసారనీ ముఖ్య మంత్రి చెప్పారు.

మార్చు నెలల కొరకాటరీ నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని ఆయన చెప్పారు.

విధానసభనుండి విధాన పరిషత్తుకుజరిగే ఎన్నికలను ప్రస్తావించి మొత్తం పది స్థానాలలో ఎనిమిది స్థానాలకు మూడుపార్టీలు పోటీ చేస్తుందని ఆయన చెప్పారు.

బొంబాయిలో లోకల్ రైళ్ల నిర్వహణకు తిరిగి అంతరాయం

బొంబాయి, జూన్ 3 (పి. టి. ఐ)

బొంబాయిలోని మధ్యరైల్వే విభాగంలో కుర్లాకాక్‌షెడ్ సిబ్బంది నిన్న బైకాయింపు సమ్మె ప్రారంభించిన దృష్ట్యా లోకల్ రైళ్ల నిర్వహణకు అంతరాయం కలిగే సూచనలున్నాయని నేటి కాబ్రి రైల్వే ప్రకటన తెలియ జేసింది.

ఉద్యోగాల నుండి తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను పనిలోనికి తీసుకోవాలనీ జీతాలు వెంటనే చెల్లించాలనీ, మూడవ పేకమిషన్ సిఫారసుల అమలు దృష్ట్యా బకాయిలు చెల్లించాలనీ కాగల్‌కుర్లాషెడ్ సిబ్బంది బైకాయింపు సమ్మె చేశారు.

ఈ బైకాయింపు సమ్మెవల్ల బొంబాయి నుండి వెళ్ళే కంటర్ లోకల్ రైళ్ల నిర్వహణకు అంతరాయ కలిగిందనీ రైలుపెట్టెల పారిశుధ్య కార్యక్రమాలు నిలిచి పోయాయనీ, రైల్వే ప్రకటన తెలియ జేసింది.

హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘం

హైదరాబాద్ జూన్ 2

తెలంగాణా ఉపాధ్యాయుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు:

అధ్యక్షులు: శ్రీ బి. నరసింహారావు, ఉపాధ్యక్షులు, శ్రీయుతులు ఏ. జాల్ రెడ్డి ఎ. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి, శ్రీ వి. జి జాన్సన్, సెక్రటరీ విభాగం కార్యదర్శి: శ్రీ సి. హెచ్. సూర్యప్రకాశ్, ప్రాథమిక విభాగం కార్యదర్శి: శ్రీ బి, మదన్‌మోహన్ ప్రత్యేక కార్యదర్శి: శ్రీ బి కిష్టయ్య.

ఆంధ్రా సైంటిఫిక్ సిబ్బందికి కొత్త స్కేళ్లు

త్వరలో అమలుజరపనున్నట్టు
కేంద్రమంత్రి శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ.)

ఇక్కడి ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ సిబ్బందికి ఇంజనీరింగ్ వేజ్‌బోర్డు నిర్ణయించిన జీతాల స్కేళ్ళను త్వరలో అమలుజరపుతామని రక్షణ ఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ వి.సి. శుక్లానిన్నఇక్కడ పత్రిందారు. తీసంస్థను ప్రభుత్వపరం చేయాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

కంపెనీ సిబ్బంది సమూలు తమ జీతాల హెచ్చింపును కోరుతూ మెమొరాండము సమర్పించిన సందర్భంగా శ్రీ శుక్లా అంతకుపూర్వం పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పత్రిందారు ఆ సభకు ఆధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మందలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీని విస్తరింపజేయడానికై 50 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కంపెనీకి కేటాయిస్తున్నదని చెప్పారు.

103 జవుళి మిల్లుల జాతీయ[illegible]కి చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ.)

సరిగా పనిచేయని 103 జవుళి మిల్లుల జాతీయానికి పార్లమెంటు వచ్చే సమావేశాలలో బిల్లు ప్రవేశ పెట్టవచ్చని భావిస్తున్నారు. వాటి నిర్వహణ బాధ్యతను ఈ వరకే ప్రభుత్వం చేపట్టింది.

నిర్వహణ బాధ్యతను ఈవరకే ప్రభుత్వము చేపట్టిన అటువంటి మిల్లులను ప్రభుత్వ కంపెనీలుగా నిర్వహించాలని అదేశించాలని రిట్ చరఖాస్తులో కోరారు.

ఎన్నికలకు సంబంధించి ప్రకటన జారీచేసిన నాటినుండి ఎన్నికల కార్యక్రమం ప్రారంభమైందనీ, రాజ్యాంగంలోని 329వ ఆర్టికల్ ప్రకారం ఎన్నికల దరఖాస్తు రూపంలో మాత్రమే ఎన్నికను ట్రిబ్యునల్ ఎదుట సవాలు చేయవచ్చునని న్యాయమూర్తులు చెప్పారు.

చిన్న పరిశ్రమలలో అనేక బోగస్ సంస్థలు

బొంబాయి, జూన్ 2 (పి.టి.ఐ)

చిన్నతరహా పరిశ్రమలలో 20 శాతం మేర పరిశ్రమలు కేవలం కాగితం మీద తప్ప వాస్తవానికి లేవనీ, అటువంటి బోగస్ సంస్థలకు ఆస్కారం లేకుండా చేయడానికి ప్రభుత్వం వివరాల సేకరణ ప్రారంభించిందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ ఉపమంత్రి ఇడ్. ఎ. అన్సారీమోన్న ఇక్కడ చెప్పారు.

సైనికప్రయోజనాలకుఅణుశక్తి ఉపయోగించకుండాఏర్పాటు

అంతర్జాతీయ ఒప్పంద సాధనకు తోడ్పడాలని అమెరికాలోని భారత రాయబారి ప్రకటన

న్యూయార్క్, జూన్ 2 (పి టి ఐ)

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ద్వారా యత్నించినట్టు "అణ్వస్త్ర రాజ్యాలేతరా" అణ్వస్త్రీకరణాన్నాలకు కూడా వర్తించే పక్షంలో, అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించకుండా రక్షణలు కల్పించడానికి అంతర్జాతీయస్థాయిలో అంగీకార సాధనకు తోడ్పడగలమని అమెరికాలోని భారత రాయబారి టి. ఎన్. కౌల్ చెప్పారు.

అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించబోమని భారత ప్రభుత్వం ప్రకటించిందనీ, అది నిరాయుధీకరణకు అనువైన తర్కమనీ ఆయన అన్నారు.

అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించకుండా రక్షణలు కల్పించడానికి అంతర్జాతీయస్థాయిలో అంగీకార సాధనకు తోడ్పడగలమని అమెరికాలోని భారత రాయబారి టి. ఎన్. కౌల్ చెప్పారు.

అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించబోమని భారత ప్రభుత్వం ప్రకటించిందనీ, అది నిరాయుధీకరణకు అనువైన తర్కమనీ ఆయన అన్నారు.

మరి కొన్ని దేశాలు ఇప్పుడు తూగర్వంలో ఇండియా అణుశక్తి సౌధనాన్ని పరీక్షిస్తేనే ఇంత గొడవ చేస్తున్నాయనీ, అది ఆశ్చర్యకరమనీ ఆయన అన్నారు.

పోర్చుగల్‌తో దౌత్య సంబంధాలకై యత్నం

లిస్బన్, జూన్ 2 (యు.పి.ఐ)

భారత దేశంతో దౌత్య సంబంధాల పునరుద్ధరణ గురించి ఆలోచించాలని సూచిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పోర్చుగల్ ప్రభుత్వానికి సెనెగల్ అధ్యక్షునిద్వారా వర్తమానం పంపారని పోర్చుగీస్ విదేశాంగ మంత్రి శ్రీ మేరియో సోరెస్ ఇక్కడ పత్రిందారు.

ఇటీవల ఇండియా సందర్శించిన సెనెగల్ ప్రెసిడెంటు శ్రీ లియోపోల్డ్ సెన్గర్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లిస్బన్ ప్రభుత్వానికి పంపిన సందేశాన్ని ఆయన పారిస్‌లో తనను కలుసు కొన్నప్పుడు అందజేశారని సోరెస్ తెలిపారు.

గోవా సమస్యపై చర్చలు విఫలంకాగా 1968లో భారత-పోర్చుగల్ ప్రభుత్వాల మధ్య దౌత్య సంబంధాలు తెగిపోయాయి.

విశాఖ పట్టణంలో రిక్షా కార్మికుల సమ్మె

విశాఖపట్టణం, జూన్ 2

తమ సిబ్బంది సంఘ నాయకుడిని అరెస్టుచేసినందుకు, సిటీ బస్సు ఒకరిక్షాను ధ్వంసం జేసినందుకు నిరసనగా మొన్న ఇక్కడ బాబా మూడువేలమంది రిక్షా కార్మికులు తమరిక్షాల రాకపోకలను రద్దు చేసుకొన్నారు.

మొన్న ఇక్కడ 80వ రూట్ నెంబర్ సిటీబస్సు ఢీకొన్న కారణంగా ఒకరిక్షా పూర్తిగా ధ్వంసమైపోయింది. తరువాత రిక్షా కార్మికులు తమ సంఘనాయకుడు శ్రీ దేముడు నాయకత్వంలో నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరుతూ బస్సు వెళ్ళకుండా అడ్డుకొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి బస్సు డ్రైవర్‌ను, రిక్షాకార్మిక సంఘ నాయకుడిని అరెస్టు చేశారు.

ఆపరేషన్ అవసరం లేకుండానే మొలలు ముడుచుకు పోయేటట్లు చేసే అద్వితీయమైన ఔషధం

దురదను అరికట్టుతుంది—నిమిషాల్లో బాధను తగ్గిస్తుంది!

న్యూయార్క్: విజ్ఞాన శాస్త్ర పరిశోధన వల్ల ఒక క్రొత్త చికిత్సా విధానం కనుగొనబడింది. ఆపరేషన్ అవసరం లేకుండానే ఎండరో మూలవ్యాధి పిడికిలకు అత్యంత ఆశ్చర్యకరమైన స్వస్థత కలిగింది. వైద్యుల పరిశీలన వల్ల తత్ఫలితం రుజువుపడింది. కాక మరియు దురద మంటి వెంటనే ఉపశమనం కలిగి మొలలు ముడుచుకు పోయి మాసు పట్టుట గమనించబడింది. 10 నుండి 20 సంవత్సరాలుగా కాక కమతున్న రోగులు కూడా "ఇక ముందు మూలవ్యాధి నమస్య కాదు" అని చెబుతున్నారట!

ఈ అపూర్వమైన చికిత్సా ప్రిపరేషన్ హెచ్ ఆయింట్‌మెంట్ మొలలు ముడుచుకుపోయి, దురద, మంట నుండి శమనం కలిగించుటతో గాక మంట తగ్గించి, జాడ్యం చేసి, కాక శోషణకు విశేషమయిన ఉపశమనాన్ని చేకూరుస్తుంది.

మీ దుకాణం దగ్గరలోని ప్రిపరేషన్ హెచ్ (అప్లికేటర్ సహా) 50 గ్రా. శోథ 30 గ్రా. ట్యూబ్ కొనండి.

మూలవ్యాధి గురించి వివరణాత్మకమైన చిన్న పుస్తకం (23 పైజీల తపాలా బిళ్లలతో పంపు) ఒక ప్రతిని ఉచితంగా తెప్పించుకోండి. నేరుగా ఈ చిరునామాకు వ్రాయండి: డిపార్టుమెంట్ PH-48 పోస్టు బాక్సు నం. 10133, బొంబాయి-400 001

*Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

144 PH-48 TM

గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్
విశాఖపట్నం

వేలం కార్యక్రమము

GCC

గమ్ కరాయ - 60 టన్నులు

పై వస్తువులు 1974 జూన్ 12వ తేది ఉదయం 11.30 గంటలకు మార్కెటింగ్ ఆఫీస్ కార్యాలయము, గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, స్ట్రీట్ నెం. 8, ఇంటి నెం. 3-6-607, హిమాయత్‌నగర్, హైదరాబాదు-500029, ఫోన్ నెం 61365 లో బహిరంగ వేలంలో అమ్మబడును.

ఈ వేలం మేనేజింగ్ డైరెక్టర్ లేదా దీనికి సంబంధించి నియమింపబడిన ఏ అధికారిచేగాని నిర్వహింపబడును. షరతులు మరియు నిబంధనలన్నియు ముందు ప్రకటించిన వేలపు ప్రకటనలలోనివే.

ఇతర వివరాలకు, మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం-3, ఫోన్: నెం. 2863 లేదా 2364ను సంప్రదించండి.

పి వి రావు
మేనేజింగ్ డైరెక్టర్

(A.A.)

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు
[ఇంజనీరింగ్ శాఖ]

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

చిట్ టెండరు ప్రకటన నెం. 2/ ఎస్ ఎస్/ 74-75

కాంట్రాక్టు పద్ధతి — కె-1 లిస్టు

వరుస నెం.	పని పేరు	ధరావతు పైకం డిపాజిట్	పూర్తి చేయుటకు గడువు	టెండరు చేయుటకు అర్హత
1	2	3	4	5
1. (ఎ) సి.ఐ. మాన్‌హోల్ కవరు మరియు ఫ్రేమ్ హెవీ టైప్ రౌండ్ (లాక్ లేకుండా) 240 కి.గ్రా. సరఫరా మరియు డెలివరీ చేయుటకు హైదరాబాదు చుడిబజారులోగల ఎం.సి.హెచ్ స్టోర్స్‌లో డ్రైవ్‌డిజైను ప్రకారం (బి) సి.ఐ. మాన్‌హోల్ కవరు మరియు ఫ్రేమ్ మీడియం టైపు రౌండ్ (లాక్ లేకుండా) 150 కి.గ్రా హైదరాబాదు,చుడిబజార్ ఎంసిహెచ్ స్టోర్స్‌లో గల టైపు డిజైను ప్రకారం	రు 2000/-	ఒకనెల	ఐటము నం. 1 కు (ఎ) మరియు (బి) కంపెనీలకు సి ఐ కవర్లను మరియు ఫ్రేములు తయారీలో నిపుణత గలవారు
2. హైదరాబాదు, చుడిబజార్ ఎంసిహెచ్ స్టోర్సుకు 6"వ్యాసం ఎస్.డబ్ల్యు.జి పైపులు 2'-0" పొడవును సరఫరా మరియు డెలివరీకి	రు 2750/-	ఒకనెల	ఐటము నం. 2కు ఎస్‌డబ్ల్యు.జి పైపుల తయారీదార్లు

6. ఎం. సి. హెచ్‌లో రిజిస్టరైన కంట్రాక్టర నుండి విడిసీలు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎం. సి. హెచ్. వారిచే 25-6-1974 వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు స్వీకరింపబడును. మరియు అదే రోజున సాయంత్రం 4-00 గంటలకు తెరువబడును. టెండరుదార్లు ప్రతినిధులు హాజరగుటకు అనుమతి నీయబడినది.
7. అభిలాషగల టెండరరు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎం.సి.హెచ్ వారికి ధరఖాస్తును పంపిన, పూర్తి టెండరు ప్రకటన, షెడ్యూళ్ళు స్పెసిఫికేషన్లు మరియు పానులను సెట్టు ఒకటికి సేల్స్‌టాక్స్‌తోసహా రు. 25-75లు చెల్లించి పొందవచ్చును. పేర్కొన్నట్టి ఖరీదును మున్సిపల్ కార్పొరేషన్ క్యాషియర్ స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారికు ధలానును టెండరు డాక్యుమెంట్లకై పంపే ధరఖాస్తు వెంటజతపర్చి పంపాలి. మనియార్డరు, చెక్కులు బ్యాంకు డ్రాఫ్టులు అంగీకరింపబడవు.
8. టెండర్లను డిపార్టుమ

శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్ల కార్యకలాపాలు నిలచినట్టు ప్రకటన

విశాఖపట్నం, జూన్ 2 (పి.టి.ఐ)

గత కొద్దికాలంగా శ్రీకాకుళంజిల్లాలో నక్సలైట్ల కార్యకలాపాలు జరగడంలేదని పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అఖున్ సలామ్‌ఖాన్ చెప్పారు.

ఆయన శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన పిదప, మిన్నా ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

అయితే, ప్రముఖ నక్సలైట్ నాయకులు శ్రీయుతులు పైలావాసు, అప్పలసూరి ఇప్పటివరకు ఏరాటోనే ఉన్నారనిఆయన అన్నారు.

శ్రీకాకుళంజిల్లాలో పోలీసుల సంక్షేమానికై అమలు జరుపుతున్న కార్యక్రమాలను గురించి వివరిస్తూ ఆయన, జిల్లాలోని పోలీసులలో నాలుగింట మూడువంతుల మందికి 82 లక్షల రూపాయల ఖర్చుతో గృహాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు.

జిల్లాలో పదిలక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన రెండు హౌసింగ్ కాలనీలను ఆయన వారంభోత్సవం చేశారు.

రాయలసీమ ప్రాంతంలో చేతిబాంబుల తయారీని కూడా తిరిగడానికి ప్రత్యేక పోలీసుదళాలను నియోగించినట్టు చెప్పారు ఈ ప్రాంతంలో మీటా తగాదాల నిరోధానికి కూడా ప్రత్యేక ఇన్‌స్పెక్టర్లను నియమించినట్టు ఆయన తెలియచేశారు. ఈ చర్యలవల్ల సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన అన్నారు.

ఆకాశవాణి

మంగళవారం
4-6-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-04 మంగళధ్వని, 6-10 భక్తిరంజని 6-40 సూక్తిమంజరి 6-45 పొలం పనులు 6-55 వార్తాగోష్ఠి 7-02 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ 7-30 సంగీత సుధ 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 చిత్రసీమ 8-20 ఏకాంతవాద కామేశ్వరరావు. వయోలిన్ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-05 వందనా వి. దేశపాండే 12-20 హిందీ పాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-25 పాడి-పంట 1-30 పనితావాణి (విజయవాడ మండి రిలే) 1-59 వాతావరణ సూచన 2-10 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 వందనా వి. దేశపాండే 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామసీమలు 6-50 దరఖాస్తు, వాతావరణం 6-55 మాటా మంతి 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-40 సేద్య సమాచారం 7-45 అభిప్రాయ కేళిక 8-00 తః పిల్లకు పెళ్ళికాదు నాటిక 8-30 వందనా వి. దేశపాండె 8-45 సంగీత సుధ 9-15 లలిత సంగీతం 9-30 జాతీయ కార్యక్రమము పై ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే) 9-45 ఫిల్మ్ ట్యూన్లు 10-00 దక్షిణ భారత సంగీత కచేరి 11-00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళ ధ్వని 6-40 ఈశ్వరాలా తేరేనామ్ యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 మిఠాయిలు 7-30 చిత్రసీమ 7-50 విద్యార్థిలోకం 8-10 కర్ణాటక సంగీతం 8-25 ఫిల్మ్‌గానే 9-00 రఘునాథ్ సేఠ్ వేణువు 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీతం 2-00 ఫిల్మ్‌గానే 2-20 ఫిల్మ్‌గానే 2-30 స్త్రీలకు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 హిందూస్తానీ సంగీతం 5-45 చిత్రసీమ 6-10 రంగులతెర 6-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు ఉర్దూ 6-50 ఫిల్మ్‌గానే 7-02 కార్యక్రమావళి 7-05 కర్ణాటక సంగీతం 7-20 వ్యాస కార్యక్రమము 7-50 కీడాలోకం 8-02 కార్యక్రమవిశేషాలు 8-05 నయీపురా తాత్కికి అన్జోలీ ప్రసంగం (హిందీ) 8-15 రేడియో వార్తాప్రసారం 8-25 రాగవైవిధ్య 8-35 సుగం సంగీత్ 9-00 రఘునాథ్ సేఠ్. వేణువు 9-30 వైరంగ్ ఉస్తాలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ చిన్న పత్రికల సంఘ స్థాపన

విజయవాడ, జూన్ 2

న్యూస్‌ప్రింట్ కోటాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వర్‌టైజుమెంట్లు జారీచేసే విషయంలో పక్షపాతం చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న పత్రికల ఎడిటర్లు, పబ్లిషర్లు "ఆంధ్రప్రదేశ్ స్మాల్ న్యూస్‌పేపర్స్ అసోసియేషన్"ను స్థాపించాలని, ఆదివారంనాడు ఇక్కడి ప్రెస్ క్లబ్ భవనంలో జరిగిన రాష్ట్ర చిన్న పత్రికల సమ్మేళనంలో తీర్మానించారు.

రాష్ట్రం నలుమూలల నుండి 60 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సుకు "లల్‌కార్" ఎడిటర్ శ్రీ ఎస్.ఎ రషీద్ (నిజామాబాదు) అధ్యక్షత వహించారు.

ఈ కన్వెన్షన్ కన్వీనర్ "జ్యోతి" వారపత్రిక ఎడిటర్ శ్రీ ఆర్. యన్. మూర్తి ఏ ఉద్దేశంతో సదస్సు ఎర్పాటు చేయబడిందో వివరిస్తూ దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులందరికి స్వాగతం చెప్పారు.

చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి శ్రీయుతులు కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, పరమారి, బి. గంగారెడ్డి, యస్.ఎ.యల్. నరసింహారావు, ఎ. యస్. పోశెట్టి, రామమోహన్‌రావు తదితరులు ఉపన్యసించారు.

తీర్మానాలు

రాష్ట్రంలోని కాగితపు మిల్లులలో ఉత్పత్తి అవుతున్న ప్రింటింగు పేపరును మిల్‌రేట్లపై సరఫరా చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేస్తున్న అడ్వర్టయిజుమెంట్లలో 60 శాతం చిన్న పత్రికలకు ప్రత్యేకించాలని, "ఎడిటర్ పత్రికా ప్రతినిధులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలన్నింటిని చిన్న పత్రికల వారికి గూడా కల్పించాలని, చిన్న పత్రికలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా న్యూస్‌ప్రింట్ లభించేలాగు చర్యలు గైకొనాలని, సదస్సులో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

ఎన్నికలు

తరువాత జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ రామకృష్ణారెడ్డి (తెలుగువెలుగు); ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. ఎ. రషీద్ (లల్‌కార్), ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఆర్. యస్. మూర్తి (జ్యోతి), యస్. వి. యల్. నరసింహారావు (అగ్నిపీఠం); పి. యస్. చౌదరి (సుదర్శనం); కార్యదర్శులుగా శ్రీయుతులు అర్జా సూర్యనారాయణ (స్నేహలత), సత్యనారాయణ (గుంటూరు వాణి); యమ్. కె. అహ్మద్ (నెల్లూరు కాలింగ్), కోశాధికారిగా శ్రీ కొమ్మారెడ్డి (ప్రజాశక్తి) ఎన్నికయ్యారు.

ఎం.పి రోడ్డు రవాణా సంస్థ అధికారులబరరఫ్

భోపాల్, జూన్ 2 (పిటిఐ)

మధ్యప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఇద్దరు సీనియర్ అధికారులను ఆకస్మికంగా బర్తరఫ్ చేసింది.

ఈ ఇద్దరు అధికారులలో ఒకరు చీఫ్ పర్సనల్ ఆఫీసరు శ్రీ ఆర్.ఎం. భట్నాగర్ మరొకరు చీఫ్ ఎర్క్స్ మేనేజరు శ్రీ జి.పి. నాయర్. కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు ఈ చర్య తీసుకున్నది.

శ్రీ భట్నాగర్ ఇటీవల సాగినసమ్మెను ప్రోత్సహించారన్న కారణంపై ఇంకా జైలులో ఉన్నారు. అతని బర్తరఫ్ ఉత్తర్వు జైలులోనే అందజేశారు. శ్రీ నాయరును ఏ కారణంగా బర్తరఫ్ చేశారో తెలియదు.

1970-71లో 35 మిలియన్ రిలీఫ్ బస్సుల బాడీ నిర్మాణానికి ఒక ప్రైవేటు సంస్థకు కోటి 50 లక్షల కాంట్రాక్టు ఇవ్వడంలో జరిగినదానికి కుంభకోణం విషయంలో దర్యాప్తు జరుపకార్పొరేషన్ ఉపాధ్యక్షునికి అధికారంఇచ్చారు.

ఉస్మానియా గ్రాడ్యుయేట్ల పక్షాన ప్రతినెలచిత్రప్రదర్శన

(ఆంధ్రభూమి పత్రికకు)

హైదరాబాద్, జూన్ 2

ఎగ్జిబిషన్ గ్రౌండ్సులోని గాంధీ జాతీయ మందిరంలో ప్రతినెల రెండవ శనివారం సాయంత్రం 6 గంటలకు కలన చిత్రాన్ని ప్రదర్శించాలని ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘం నిర్ణయం గైకొన్నది. ప్రతినెల నాలుగవ శనివారం అదే మందిరంలో సాయంత్రం 6 గంటలకు ఉపన్యాస కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్టు తెలియచేసారు.

ప్రపంచ పోటీలో నలుగురు భారతీయ బాలలకు బహుమతి

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ)

"వన్యమృగాలు" అనే విషయంపై ప్రపంచ వన్యమృగ సంరక్షణనిధి ఆధ్వర్యాన గత మార్చిలో జరిగిన బడిపిల్లల చిత్రలేఖన పోటీలలో బహుమతులు గెలుచుకున్న 20 మంది పిలలలో నలుగురు భారతీయ బాలలు ఉన్నారు. ఆ నలుగురు కలకత్తా, బెంగుళూరు, ఢిల్లీ, పూనా నగరాలకు చెందినబాలలు.

పోటీలో 27 దేశాలు పాల్గొన్నాయి.

విజేతలకు ప్రపంచ వన్యమృగ సంరక్షణ నిధి చిహ్నాన్ని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన చిత్రకారుడు, వన్యమృగ సంరక్షణ రంగంలో ప్రముఖుడు అయిన సర్ పీటర్ స్కాట్ చిత్రించిన చిత్రపటాన్ని ఇస్తారు. ఇవికాక పులిపొమ్మతోకూడిన చిహ్నాన్నికూడా ఇస్తారు.

విజేతలు ఇరవైమంది గీసిన చిత్రాలను తమాలబిళ్ళ నమూనాలో ఒకటిగా పునర్ముద్రించి, పెద్దపులి సంతతి సంరక్షణకోసం భారత ప్రభుత్వం చేపట్టిన పథకానికి నిధుల సేకరణకై విక్రయిస్తారు. ఈ పథకానికి ప్రపంచ వన్యమృగ సంరక్షణ నిధి పదిలక్షల డాలర్లు విరాళం ఇస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక ఒప్పందంనుండి వైదొలగాలి

జనసంఘ్ కార్యవర్గం సూచన

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ)

11 సంవత్సరాలక్రితం సంతకాలు చేసిన అణుశక్తి పరీక్షల పాక్షికనిషేధ ఒప్పందంనుండి ఇండియా వెంటనే వైదొలగాలని జనసంఘం నిన్న కోరింది.

జనసంఘ కార్యవర్గం ఇటీవలఇండియా జరిపిన అణుబాంబు పరీక్షపై ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ ఫుంగర్వంలో అణుశక్తి పరీక్షలు జరపడాన్ని చేసేఖర్చు ఇండియా ఆర్థికస్థితి దృష్ట్యా తలకుమించినదనీ, అణ్వాయుధాన్ని తయారు చేసినపుడు మాత్రమే అందుకుతగిన ప్రయోజనం ఉంటుందనీ ప్రకటించింది

ఇండియా అణుబాంబు పరీక్ష నిర్వహించడంపట్ల జనసంఘ కార్యవర్గం హర్షాన్ని ప్రకటిస్తూ ఈ విషయంలో విజయం సాధించిన శాస్త్రజ్ఞులకు సేనా ఆయన బృందంలోని శాస్త్రజ్ఞులను అభినందించింది. అంతర్జాతీయ పరిస్థితిదృష్ట్యా జాతీయప్రయోజనాలకై అణుశక్తిని సైనిక ఆర్థికరంగాలలో ఉపయోగానికై వినియోగించడానికి ఆ కార్యక్రమాన్ని కొనసాగించాలని జనసంఘ కార్యవర్గం కోరింది.

అణుశక్తి పరీక్షల పాక్షిక ఒప్పందంలో భూగర్భంలో జరిపే అణుశక్తి పరీక్షలను కూడా చేర్చే ఉద్దేశ్యంతో అమెరికా-రష్యా మధ్య జరగనున్న చర్చలు ఇండియా తన అవసరాలకై అణుశక్తిని ఉపయోగించుకొనకుండా నిరోధించడానికేననీ, ఇండియా అట్టి ఒప్పందంలో భాగస్వామి కాకూడదనీ జనసంఘ హెచ్చరించింది.

ముఖ్యమంత్రికి శ్రీశైలం ప్రాజెక్టుసిబ్బంది విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 2 (ఎ.ఎన్.ఎస్)

వర్క్-చార్జుడ్ సిబ్బందిని, దినవేతనంపై పనిజేసే సిబ్బందిని రిటెంచ్ చేయరాదని శ్రీశైలం ప్రాజెక్టు సిబ్బంది సంఘం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

ముఖ్యమంత్రి ఇటీవల శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించిన సందర్భంలో సిబ్బంది సంఘం నాయకులు ఆయనను కలసి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

వినియోగదారుల కోఆపరేటివ్ స్టోర్స్ ద్వారా సబ్సిడీ ప్రాతిపదికపై తమకు నిత్యావసరాలు సరఫరా చేయాలని, దినదినం తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని వారు ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

ప్రాజెక్టు సిబ్బంది రిట్రెంచ్‌మెంట్ జరుగబోదని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

బగ్గీలోయలో రైలింజన్ల ప్రమాదంపై అధికార ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ)

హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్-సత్లజ్ ప్రాజెక్టు పద్ద బగ్గీలోయలో కొద్ది రోజుల క్రిందట రెండు రైలింజన్లు ఢీకొన్న ప్రమాదం గురించి కొన్ని పత్రికలలో వెలువడిన వార్త పూర్తిగా అతిశయోక్తులతో కూడినదని ఇరిగేషన్-విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అది స్వల్పసంఘటన మాత్రమేననీ, గాయపడిన ముగ్గురు నలుగురు వ్యక్తులకు ఆసుపత్రిలో ప్రథమ చికిత్సచేసి పంపివేశారనీ, రెండు ఇంజన్లకు బాగా స్వల్ప నష్టం కలిగిందని ఆ ప్రతినిధి చెప్పారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

నర్మదా వివాదంపట్ల మధ్యప్రదేశ్ వైఖరి

ఇండోర్, జూన్ 2 (పి.టి ఐ)

మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలమధ్య నర్మదానదీజలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడానికి తుదకు అభ్యంతరం లేదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేథి నేడు ఇక్కడ అన్నారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ శ్యామచరణ్ శుక్లా, శ్రీ గోవింద నారాయణ్‌సింగ్ లోగడ ఈ సూచన చేసి ఉన్నారని ఆయన పత్రికా గోష్ఠిలో అన్నారు.

గుజరాత్‌కు చెందిన కొందరు పార్లమెంట్ సభ్యులుకూడా లోగడ ఈ సూచన చేసారని ఆయన అన్నారు.

ఖుల్నానుండి ఆహారధాన్యాల దొంగరవాణా

7 భారతీయ బోట్లతోసహా 20మంది నిర్బంధం

ఢాకా, జూన్ 2 (పి.టి ఐ)

దొంగరవాణా నిరోధక చర్యల సందర్భంగా భారతదేశానికి చెందిన 7 బోటులను ఇటీవల ఖుల్నా సమీపాన బంగ్లాదేశ్ అధికారులు స్వాధీన పరుచుకున్నట్టు బి. ఎస్. ఎస్. వార్తాసంస్థ తెలిసింది.

ఖుల్నానుండి ఆహారధాన్యాలను దొంగచాటుగా రవాణాచేస్తున్న ఒక ముఠాకు చెందిన ఆబోటులతోపాటు 20 మంది సిబ్బందినికూడా అరెస్టుచేసినట్టు అధికారికంగా పకటించారు.

పాకిస్తాన్‌లో రెండు తెగలమధ్య ఘర్షణ

న్యూఢిల్లీ, జూన్ 2 (పి.టి.ఐ)

పాకిస్తాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో ముస్లిములలో రెండు తెగలు సున్నీలు, అహ్మదియాల మధ్య సాగుతున్న ఘర్షణల పట్ల పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికార్ అలీ భుట్టో "బాధ" వ్యక్తం చేశారు మైనారిటీ వర్గమైన అహ్మదియా తెగవారిపై జరిగిన దాడులు, గృహ దహనాలు దోపిడీలను పురస్కరించుకొని లాయల్‌పూర్‌లో 3655 మందిని అరెస్టు చేసారు.

తూర్పుపంజాబ్‌లోని పెక్కు ఇతర పట్టణాలలోకూడా నిన్న హింసా చర్యలు, దహనాలు దోపిడీలు పిచ్చలివిడిగా కొనసాగినవి. ఇస్లామాబాదలో ఒక అహ్మదీయా మసీదును, ముల్తాన్‌లో ఒక అహ్మదీయా మసీదును, గ్రంథాలయాన్ని, సమీపంలోని ఒకవిశ్రాంతి కేంద్రాన్ని తగులబెట్టారు

దేశంలోశాంతిభద్రతలకుభంగకరమైన దర్శనమునూనీ ఇలాంటి అంతర్యుద్ధాన్ని గానీ అనుమతింపబోమని భుట్టో హెచ్చరించినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

"తీవ్రపరిణామాలకు దారితీసేపెక్కు పరిణామాలు దేశం చుట్టుపట్ల జరుగుతున్నాయి. భారతదేశంలో అణ్వస్త్ర పరీక్ష జరుగుతున్న ఈ తరుణంలో ఈ పద్ధతిలోనేనా మరం ప్రవహించేదీ పోట్లాడు కొనడం సరియైన చర్యేనా?" అని భుట్టో అన్నారు.

చేనేత కార్మికులకు జాతీయస్థాయిలో కనీస వేతనానికై విజ్ఞప్తి

మచిలీపట్నం, జూన్ 2 (పి. టి. ఐ)

చేనేత కార్మికులకు జాతీయ స్థాయిలో కనీస వేతనాన్ని నిర్ణయించాలనీ ప్రభుత్వ యంత్రాంగం ద్వారా నూలు పంపిణీ చేయించాలనీ కోరుతూ చేనేత కార్మికులు నిన్న కలెక్టరుకు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

చుట్టు ప్రక్కల గ్రామాలనుండి వచ్చిన పలువురు కార్మికులు కూడా కలెక్టరును కలుసుకొన్న వారిలో ఉన్నారు.

అంతకుముందు కార్మికుల కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంనుండి పెద్ద ఊరేగింపు జరిపారు.

"ఈగల్" ఈరోజు నగరానికి వస్తున్నది

ఒంటరిగాకాదు, ఆకర్షణీయమైన కుటుంబంతో తన అందమైన గృహాన్ని అలంకరిస్తుంది

రాధ ఎంటర్‌ప్రైజెస్

అహమదాబాద్ "ఈగల్" స్టీల్ ఫర్నిచర్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
3-5-170/1/9, నారాయణగూడ, శాంతి టాకీస్ వద్ద, హైదరాబాద్-500029.

"ఈగల్" ఉత్పత్తులు కాలాకాలం మన్నుతాయి, గృహాలకు, ఆఫీసులకు, స్టోర్స్‌కు, హోటల్‌కు, లైబ్రరీలకు, క్యాంటీన్‌లకు, గోదాములకు అన్నిరకాల స్టీల్ ఫర్నిచర్ లభిస్తుంది.
మీరు ఎల్లప్పుడూ కోరుకొనే విశిష్టమైన జీవితపథానికి అనుగుణమైన అధిక సౌకర్యాన్ని, అందాన్ని ఇస్తాయి.
"ఈగల్" మెటలుకాల స్టీల్ ఫర్నిచర్, ఉపకరణముల జాబితా అనందించండి

"ఈగల్" ఫర్నిచర్‌తో ఈ సుందరమైన షో రూమ్‌కు ఈరోజు సాయంత్రం 6-00 గంటలకు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు శ్రీ ఇబ్రహీం అలీఅన్సారి ప్రారంభోత్సవం చేస్తారు.
తెలంగాణా అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ సి. జగన్నాథరావు అధ్యక్షత వహిస్తారు.



ఆంధ్రప్రదేశ్ అంతటా జిల్లా, తాలూకా వారీగా డీలర్లు కావలెను.